విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 21 డిసెంబరు 2024 8 పేజీలు

స్వచ్ఛత వైపు మరో అడుగు

మంత్రి నారాయణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగు వేసేందుకు ప్రయోగాత్మకంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన 14 టన్నుల సామర్థ్యం కలిగిన కంపాక్టర్‌ను విజయవాడ నగరపాలక సంస్థ వినియోగించేందుకు ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. నగర స్వచ్ఛతను మరింత మెరుగుపరచేందుకు ప్రయోగాత్మక కంపాక్టర్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం స్థానిక లెనిన్ సెంటర్ వద్ద ఉన్న సీఆర్డీఏ కార్యాలయంలో ఈ వాహన డెమోను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ వాహనాన్ని వాడి, ఆ వాహనంపై ఖచ్చితమైన ఫీడ్‌బ్యాక్‌ను అందిస్తే ఆ వాహనాన్ని రాష్ట్రం మొత్తంలో అమలుచేసి స్వచ్ఛతను మెరుగుపర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ ధ్యానచంద్ర, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, ఇన్‌చార్జి సీఎంవోహెచ్ డా.సురేష్ బాబు, ఎస్ఈ సత్యకుమారి, వెహికల్ డిపో ఇంచార్జ్ ఈఈ ఏసుపాదం పాల్గొన్నారు.

సెంటు భూమి కబ్జా చేసినా.. ఖబడ్దార్

రెవెన్యూ సదస్సులో సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - కంకిపాడు/ఉయ్యూరు: భూ కబ్జాలు, మోసాలు చేసిన, బెదిరింపులకు పాల్పడిన జైలే దిక్కు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లులో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఎవరైనా మోసం చేసి భూమిని లాక్కున్నా, బలవంతంగా బెదిరించి లాక్కున్నా కొత్త చట్టం వర్తిస్తుందని, జైల్లో పెట్టే అధికారం ఇచ్చాం. ఎవరైనా ఒకసారి తప్పుచేస్తే పీడీ యాక్టు కింద జైలుకు పంపించే హక్కును చట్టం కింద తీసుకొచ్చాం. మరోవైపు ఎక్కడ భూకబ్జా జరిగినా.. భూకబ్జాకు పాల్పడిన వారిని జైల్లో పెట్టడమే కాకుండా భూమి విలువ మేరకు జరి మానా కూడా వేస్తున్నాం. ఎవరైనా ఒక సెంటు భూమి కబ్జా చేసినా ఖబడ్దార్.. తాటతీస్తాం. ఎవరినీ వదిలిపెట్టం. ఎవరైనా వేరేవారి భూమిపై కన్నేస్తే జైలు కనిపించాలని చంద్రబాబు ప్రసంగించారు. అత్యంత పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారం కోసం ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ - 2024 చట్టం తీసుకొచ్చామని, గ్రామంలో బీసీ కాలనీలో 176 ఇంటి జాగాలు.. ఎన్టీఆర్ గారి హయాంలో ఇచ్చామని, ఈరోజు ఈ జాగాలను 22ఏకి ఎక్కించి ఇది మీ భూమి కాదు.. ప్రభుత్వ భూమి అని చెప్పి ఇబ్బందిపెట్టే పరిస్థితికి గత ప్రభుత్వం తీసుకొచ్చిందని, భేషరతుగా మీకు పట్టాలు ఇచ్చే బాధ్యత మేము తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. 22ఏ జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చట్టపరంగా పరిశీలించి వారిపట్టాలు వారికిచ్చేలా చేస్తాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనేది తన ఆలోచన అని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం భరోసా కల్పించారు. ఇందులో మంత్రులు నాదేళ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యేలు వెనిగళ్ళ రాము, యార్లగడ్డ వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల హామీ నెరవేర్చండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నా కూటమి ప్రభుత్వ హామీని తక్షణమే అమలు జరపాలని ది గుంటూరు నగర ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రామ్‌ప్రసాద్, మంగా శ్రీనివాసరావు కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సీతారామిరెడ్డిని యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లపై భారీ మిగతా 2 లో

ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, ఏఎంసీ మార్కెట్ యార్డ్, డయాలసిస్ సెంటర్‌ను శుక్రవారం సందర్శించారు. కలెక్టర్‌కు ఏరియా ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెంట్ గార్గే వివిధ శాఖ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ రోగులకు ఎటువంటి వైద్య సౌకర్యాలు అందుతున్నాయోనని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో ఉన్న పేషెంట్ల వద్దకు కలెక్టర్ తానే స్వయంగా వెళ్లి ప్రభుత్వాసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా సకాలంలో వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారా అని చికిత్స పొందుతున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ సెంటర్, డయాసిస్టెంట్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సౌకర్యాల పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎక్కువమంది ప్రజలు ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని ఇప్పుడే నేను గమనించానని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక చిన్న బాలుడిపై కుక్కలు దాడి చేస్తే యాంటీ రాబిస్ ఇంజక్షన్ ప్రైవేటుగా దొరకదు కాబట్టి ప్రభుత్వాసుపత్రిలోనే బాలుడికి ఇంజక్షన్ ఇచ్చి వైద్య సేవలు అందించారన్నారు. వైద్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం ఏఎంసి గోడౌన్ వద్ద రైతులతో మాట్లాడారు. రైతులు మీకు సకాలంలో ధాన్యం డబ్బులు పడుతున్నాయా అని అడగ్గా ఖాతాలో జమ అయినట్టు రైతులు వివరించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే తన దృష్టికి తేవాలని కలెక్టర్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే మాధురీ, ఎమ్మార్వో కె.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబించేలా

డిజైన్లు రూపొందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వల్ల కలిగే ట్రాఫిక్ రద్దీ నివారణకు అనుగుణంగా, ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బీ అధికారులు రూపొం దించిన డిజైన్లపై సమీక్ష నిర్వహించారు. శంకర్ విలాస్ ఆర్వోబీకి సంబంధించి డీపీఆర్ కన్సల్టెన్సీ రూపొందించిన రెండు డిజైన్లు ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్, మ్యాపుల ద్వారా వివరించారు. దాదాపు కీమీ పొడవుతో అరండల్‌పేట పదవ లైను నుంచి మహిళా కళాశాల వద్ద ఉన్న జంక్షన్‌కు వంద మీటర్లు ముందు వరకు మొదటి డిజైన్ ప్రతిపా దన, హిందూ కళాశాల సర్కిల్ ముందు వరకు రెండో డిజైన్ ప్రతిపాదనను, డిజైన్, పిల్లర్ల నిర్మాణం, సర్వీస్ రోడ్లు, అండర్ పాస్‌లు, బ్రిడ్జ్‌పై డిజైన్లు కలెక్టర్ మ్యాపులలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మిగతా 2 లో

అమిత్ షా... రాజీనామా చేసి

భారతజాతికి క్షమాపణ చెప్పాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి భారతజాతికి క్షమాపణ చెప్పాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు బుద్దిచెబుతారని హెచ్చరించారు. స్థానిక చాకలిగుంట కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేసి కేంద్రంలోని అత్యున్నత పదవిలో ఉన్న అమిత్ షా భారతరాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే మిగతా 2 లో

మెరుగైన వైద్య సేవలు

అందించేందుకు కృషి : మంత్రి

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఉదయం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి దేవుడు మాన్యం గ్రౌండ్‌లో మాదాల గోవర్ధన రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ముగింపు సందర్భంగా మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని కాటూరి మెడికల్ కాలేజీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మొబైల్ వాహనంలోని ల్యాబ్‌ను సమీక్షించి పేదలకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యతో పాటు వైద్యానికి సమానంగా బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు అడ్వాన్స్ టెక్నాలజీ వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. మంత్రి నారా మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలి: కలెక్టర్

కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతంలో నిర్మిస్తున్న శంకర్ విలాస్ ఆర్వోబీ ఐకానిక్ డిజైన్‌తో పాటు, పిల్లర్లపై జిల్లా బ్రాండ్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా అండర్ పాస్‌ల ఏర్పాటుపై ప్రత్యేకంగా పరిశీలించి చర్య తీసుకోవాలన్నారు. మహిళా కళాశాల రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ అనుగుణంగా ప్రతిపాదించిన డిజైన్లను ఆమోదించే అంశాన్ని పరిశీలించటం జరుగుతుందన్నారు. దీని కోసం మూడు రోజుల్లో మహిళా కళాశాల రహదారిపై ప్రయాణించే వాహనాల ట్రాఫిక్‌పై 24 గంటలు సర్వే చేసి డిసెంబరు 24 నాటికి నివేదిక అందించాలన్నారు. ట్రాఫిక్ సర్వే నివేదికకు అనుగుణంగా డిజైన్లపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ ఎం.రమేష్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఈఈలు విశ్వనాథరెడ్డి, చిన్నయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రెహమాన్, రైల్వే డీఈఎన్ భరత్ కుమార్, స్ట్రక్ ఇన్‌ఫ్రా కన్సల్టెన్సీ ప్రతినిధులు నరేంద్ర, ప్రణీత్, సిటిజన్స్ ప్రతినిధి కుటుంబరావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల హామీని నెరవేర్చండి

జరిమానాలు విధించేలా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 21, 31లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్, మోటార్ వాహన కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు. డ్రైవర్‌కు వాహన మిత్ర వెంటనే అమలు చేయాలని కోరారు. డీటీసీను కలిసిన వారిలో యూనియన్ సహాయ కార్యదర్శి బాబర్, నాయకులు భాస్కర్, లాల్ బుడే, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అమిత్ షా... రాజీనామా చేసి భారతజాతికి క్షమాపణ చెప్పాలి

అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్న అంబేద్కర్‌ను అవమానించడంపై దేశవ్యాప్తంగా నిరసనజ్వాలలు ఎగిసిపడుతున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు కలిగి భారతదేశ ప్రజల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా మను సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నంలో భాగంగా హోంమంత్రి అమిత్ షా ఇటువంటి అవమానకర వ్యాఖ్యల్ని చేశారని విమర్శించారు. రాజ్యాంగ ధర్మానికి పూర్తిగా విరుద్ధంగా నడుస్తున్న కేంద్ర మంత్రి అమిత్ షాపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎటువంటి చర్యలు తీసుకోపోవటం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి చినపోతుల శ్రీనివాసరావు, 17వ డివిజన్ సీపీఐ నాయకులు అంగడి కిషోర్, అంగడి కోటయ్య, ఉయ్యాల చిన్న గోవిందు, దేవరకొండ దుర్గయ్య, గుండాబత్తుల కొండలు, ఆకుల కృపారావు, ఈశ్వరరావు, ఏడుకొండలు, భాష, తోకల శివశంకర్, మొయిద్దీన్ పీరా పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

లోకేష్ స్ఫూర్తితో ఉచిత వైద్య శిబిరాన్ని మాదాల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయమని అన్నారు. మొబైల్ వాహనాల ద్వారా అధునాతమైన అడ్వాన్స్ టెక్నాలజీతో కార్పొరేట్ స్థాయిలో ప్రజల వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తున్నందుకు వైద్య బృందానికి అభినందనలు తెలియజేశారు. ఐదు కోట్ల జనాభాలో నిరంతరం ఆరోగ్య సమస్యల తో 1.2శాతం ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య సేవలు తగినంత ప్రజలకు అందుబాటులో లేవని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాటూరి మెడికల్ కాలేజీ డీన్ వరప్రసాద్, మేనే జింగ్ ట్రస్టీ మాదల శ్రీనివాస్, టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతి రావు, జొన్న రాజేష్, కొల్లి శేషు, గాదె వినయ్ కుమార్, పాలెపు రామారావు, జంగాల సాంబశివరావు, జంగాల వెంకటేష్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని శుక్రవారం ఎంపీడీఓ పి. శివప్రసాద్ తనిఖీ చేశారు. 26, 27 తేదీల్లో పోలేపల్లి గ్రామ సచివాలయం, 28న ఆత్మకూరు సచివాలయంలో ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్వర్ణాంధ్ర సాధనలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు కీలకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చదువు నేర్పని అద్భుతాలు క్రీడలు, సాంస్కృతిక వంటి అంశాలు అందిస్తాయని రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక విభాగాల కమిషన్ చైర్‌పర్సన్ పొద పాటి తేజస్విని అన్నారు. హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు 'ఆదర్శ్ 2024 స్పోర్ట్స్ ఫర్ హార్మనీ' పేరుతో కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ, క్రీడోత్సవ పతాకాలు ఆవిష్కరించారు. అనంతరం ఆమె క్రీడా జ్యోతిని వెలిగించి పావురాలను ఎగుర వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 60 శాతం పైగా ఉన్న యువత, విద్యార్థులు అగ్ర భారత, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని, అందుకు క్రీడలు, సాంస్కృతిక అంశాలు అధిక శాతం దోహదం చేస్తాయన్నారు. ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ ఒలింపిక్స్ దేశంలో త్వరలో నిర్వహించుకోబోతున్న సందర్భంగా ప్రధాని మోదీ ఆశిస్తున్న అత్యున్నత క్రీడా ప్రమాణాలతో కూడిన క్రీడాకారులు తయారవ్వాలని కోరారు. క్రీడాకారులు, యువతరం డాక్టర్ అబ్దుల్ కలాం, సచిన్ టెండూల్కర్, పీవీ సింధు, హారిక లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విశిష్ట అతిథి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ కెవిఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఘనత వహించిన రమణరావు, ఎమ్మెస్‌కె ప్రసాద్ లాంటి జాతీయ స్థాయి క్రీడాకారులు హిందూ విద్యా సంస్థలలో పూర్వ విద్యార్థులేనన్నారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న క్రీడోత్సవాలకు 25 కళాశాలల నుండి 500 మంది ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.ఐజక్ ప్రసాద్ మాట్లాడుతూ మానసిక వికాసానికి దోహదపడే సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి, డాక్టర్ కొల్లా సుస్మిత చౌదరి, ఫిజికల్ డైరెక్టర్ కోసూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన హిందూ ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు

పేటలో టీడీపీ కార్యాలయ స్థల పరిశీలన

విశాలాంధ్ర - వినుకొండ : పల్నాడు జిల్లా పార్టీ కార్యక్రమాలను నరసరావుపేట కేంద్రంగా విస్తృతం చేయాలన్న ఆలోచనలో ఉన్న తెలుగుదేశం అధిష్ఠానం ఆ దిశగా ప్రయత్నాలు వేగిరం చేసింది. నరసరావుపేటలో పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం తెలుగుదేశం ముఖ్య నేతలు శుక్రవారం స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవింద బాబు, భాష్యం ప్రవీణ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, తదితరులు ఈ బృందంలో ఉన్నారు. నరసరావుపేట ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుతో కలిసి స్థల పరిశీలన చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత పల్నాడుకి ప్రధాన పరిపాలన కేంద్రంగా నరసరావుపేట అవతరించింది. ఆ మేరకు అక్కడి నుంచే పార్టీ కార్యకలాపాలను నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ కొంతకాలంగా భావిస్తోంది. ఆ మేరకు కార్యాలయ నిర్మాణ పనులపై దృష్టిసారించింది. ఇందులో భాగంగానే ఇప్పుడు పార్టీ కార్యాలయం కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. రావిపాడు-ఇస్సపాలెం రహదారి సమీపంలోని ఎకరం 47 సెంట్ల భూమి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాల్ రావును అడిగి స్థలం వివరాలు సేకరించారు. పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి తుది నిర్ణయం తీసుకుంటామని నేతలు తెలిపారు. పార్టీ కార్యాలయం కార్యకలాపాలకు అనువుగా అన్నీ సౌకర్యాలను పరిశీలించి తుది నిర్ణయాన్ని ఖరారు చేయనున్నారు.

నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి: నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (అటోనామస్) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు కాలేజ్ ఆడిటోరియంలో జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర మానవ వనరుల, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ శాంతి, ప్రేమ, క్షమ వంటి ధర్మ సారాంశాలను వివరిస్తూ, ఇవి వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం నాకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ఫాదర్ ఆంధ్ర లయోలా కాలేజీ వ్యవస్థాపకులు బాలా బొల్లినేని గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సేవా భావం, నైతిక విలువలపై తన సందేశం అందించారు. నిర్మల పాఠశాల సంస్థల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జాన్ పాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, నిర్మల కాలేజ్ సెక్రటరీ, కరస్పాండెంట్ రెవ. సిస్టర్ జి నిర్మల జ్యోతి, కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి పాముల రెడ్డి ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు డాక్టర్ హరేక్ష్ణరాయ , డాక్టర్ పద్మావతి, డాక్టర్ షేక్ ఆశా బేగంగం, డాక్టర్ జి స్వప్న, డాక్టర్ షేక్ అలీ అధ్యాపకులు ఆధ్యాపకేత్ర సిబ్బంది, బి ఫార్మసీ, ఫార్మా డి, ఎం ఫార్మసీ, డి ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి వందన సమర్పణ చేశారు.

చోరీలపై నిఘా పెట్టాలి: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో దొంగతనాలకు పాల్పడాలంటే దొంగలు భయపడాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో దొంగతనాల కేసుల దర్యాప్తు, దొంగల అన్వేషణ, సొమ్ము రికవరీలో క్రైమ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. క్రైమ్ పోలీసుల చర్యలు ఎప్పుడైతే వేగంగా ఉంటాయో అప్పుడు దొంగల కదలికలు సన్నగిల్లుతాయని చెప్పారు. దొంగతనాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి పోలీస్ శాఖ నుంచి కఠిన చర్యలు తీసుకుంటే వారు మరల దొంగతనాలకు పాల్పడరని అన్నారు.రాత్రి సమయాల్లో సంచరించే వ్యక్తుల నుంచి మొబైల్ ఫింగర్ ప్రింట్ స్కానింగ్ పరికరాలను ఉపయోగించి వేలిముద్రలు సేకరించి వాటిని సెంట్రల్ క్రైమ్ సిస్టం డేటాతో పోల్చుకుని ఏమైనా అనుమానంగా ఉంటే వారిని అదుపులోకి తీసుకుని విచారించాలన్నారు. ఈ సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజు, డీసీఆర్‌బీ సీఐ నరసింహారావు, సీసీఎస్ సీఐలు అల్తాఫ్ హుస్సేన్, సుబ్బారావు, వెంకన్న చౌదరి, సోషల్ మీడియా సీఐ నరేష్ కుమార్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మానవాళికి ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర-రెంటచింతల: సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించడానికి భువిపై ప్రభవించిన ఏసుక్రీస్తు మానవాళికి ఆదర్శ ప్రాయుడని రెవ దాసరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా డిఎంహెచ్‌ఓ రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ వో హనుమా నాయక్, వైద్యాధికారులు కృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, హేమ, రమాదేవి తదితరులు సిబ్బందితో కలిసి కేకు కోసి ఉద్యోగులందరికీ అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణారెడ్డి, పాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడారు. వైద్యులు గీతాంజలి, సురేఖ, మురళీకృష్ణ, రవి రత్నాకర్, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Mogilicharla Nageswara Rao, S/o Mogilicharla Srinu, R/at Morjampadu Village, Machavaram Mandal, Palnadu District (A.P)-522435, hereby declare that my wife's name is & Venkata Pushpa Mogilicharla & as recorded in her Voter ID bearing number **RBE 1581800**. However, her name is recorded as **& Mogilicharla Pushpa** & in my **Passport No. M4707652**, which is the name used by our villagers and elders. I wish to continue her name as **& Venkata Pushpa Mogilicharla** & as per her Voter ID.

10వ తరగతి మార్కుల లిస్టు పోయినది

వి.లక్ష్మీ దేవబక్తుని, తండ్రి గంగాధరరావు, నివాసం డోర్.నెం. 1242/3/2/బి6/906 అవద్ద అమరావతి వన్ తాడేపల్లి, గుంటూరు జిల్లా- 522501, ఫోటోస్టాట్‌కి వస్తుండగా 10వ తరగతి మార్కుల లిస్టు బ్యాగ్ పోయినది. రోల్ నెం. **0889185.** ఎవరికైనా దొరికిన యెడల **98498 26262**కి తెలియపరచగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు సిటీ కాపురస్థులు బూసిరాజు గోవిందురావు కుమారుడు వెంకటేష్ గారి సూచన మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మేకల జాంబయ్యగారి కుమారుడు రఘురాములు, వారి అన్నదమ్ములు (మేకల చింతయ్య కుమారుడు మేకల బిషప్) అందరూ కలసి ది.18-07-2011న చేసుకున్న పార్టిషన్ దస్తావేజు నెం.2019/2011 యస్.ఆర్.ఓ. అమరావతిలో రిజిస్టర్ కాబడిన రీత్యా రఘురాములు గారికి సంక్రమించిన ఆ తదాది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని బహిరంగ పరచగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు, ఇతర క్రయములు వగైరా వున్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో తెలియచేయ గలరు. గడువు లోగా ఎట్టి క్లయములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిష్పేచీగా భావించి నాక్లయింటు నదరు మేకల రఘురాములు గారి వద్దనుండి సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండుచేయ జాలవు.

షెడ్యూలు: పల్నాడు డి., నరసరావుపేట ఆర్.డి. అమరావతి సబ్ డి. యిలాకా అమరావతి(మం), చావపాడు గ్రామ పంచాయితి పరిధిలో చేరిన యండ్రాయి రెవిన్యూ గ్రామ డి.నెం.198-2లు మింజుమలైన య0-64సెంట్లు చేరి మెరక భూమికి **హద్దులు, తూర్పు:** సర్కారు డొంక హద్దు, **దక్షిణం:** మేకల మరియు దాసు గారి భూమి హద్దు, **పడమర:** ఆంజనేయస్వామి వారి మాన్యం హద్దు, **ఉత్తరం :** సర్కారు డొంక హద్దు.

కె.యస్.యం. కిషోర్, అడ్వకేట్
బృందావన్ గార్డెన్స్, 3వ లైను,గుంటూరు. సెల్: 9848570106

అన్నపూర్ణ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-పెదకాకాని: ఆటోనగర్‌లో శుక్రవారం అన్నపూర్ణ హీరో హోండా షోరూం ప్రారంభోత్సవం జరిగింది. మాజీ మంత్రి ఆలపాటి రాజా హాజరై మాట్లాడుతూ ఆటోనగర్‌లో అనేకమైన వ్యాపార సంస్థలు ఉన్నాయని, ఇప్పుడు అన్నపూర్ణ హీరో హోండా షోరూం రావడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో కాలుష్యరహితమైన కరెంట్ బైకులు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావును ఆలపాటి రాజా అభినందించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ షోరూం నిర్వాహకులు సోమేశ్వరరావు, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలుగా భాష్యం విద్యార్థులు

విశాలాంధ్ర-తెనాలి : యుసియంఎయస్ ఆధ్వర్యంలో ప్రపంచ అతిపెద్ద అంతర్జాతీయ, జాతీయస్థాయిలో అబాకస్ పోటీలు న్యూఢిల్లీలో డిసెంబర్ 14,15 తేదీల్లో జరిగాయని, ఈ పోటీలకు ప్రపంచ నలుదిశలా 30 దేశాల నుంచి దాదాపు 6వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మణికాంత్ తెలిపారు. ఈ పోటీలలో భాష్యం స్కూల్ విద్యార్థులు రన్నరప్స్‌గా నిలవడం గర్వంగా ఉందన్నారు. ఈ పోటీలలో గెలిచిన 5వ తరగతి విద్యార్థి సమీర బేగం, 3వ తరగతి విద్యార్థి షేక్ సిరాజ్ ఆలీలను అభినందించారు. జెడ్.ఈఓ. హృదయరాజ్, హెచ్.ఎం. నాజినీన్ జిగర్, రాము, అధ్యాపక, అధ్యాపకేతర బృందం చిన్నారులను అభినందించారు.

'సుమేధ'లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు శాంటాక్లాజ్ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆదరణకర్త మినిస్ట్రీస్ ఫౌండర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీస్తు జననం, క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించి ప్రార్ధనలు చేశారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సకల జీవ మానవాళికి శాంతి, సమాధానం, క్షమ, ప్రేమను పంచడానికి క్రీస్తు జననం జరిగిందని వివరించారు. విద్యార్థులు క్రీస్తు జనన నృత్య రూపకాన్ని పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హోంమంత్రి క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేస్తూ ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు తెలియకపోవటం సిగ్గుచేటని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. పార్లమెంటు సమావేశంలో హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అగౌరవపరుస్తూ మాట్లాడిన మాటలకు తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డాక్టర్ గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు గ్రామంలోని అంబేద్కర్ నగర్లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమాన పరచడమంటే వారి నాశనాన్ని వారే కోరుకోవడమేనన్నారు. అంబేద్కర్ అందించిన సేవలను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కొనియాడుతూ ఉంటే భారతదేశంలో మాత్రం అమిత్ షా లాంటి వ్యక్తులు అగౌరవపరచడం బాధాకరమని తక్షణమే క్షమాపణ చెప్పకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పేదలకు నూరి ఫాతిమా దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంటేనే రాష్ట్ర రాజకీయాల్లో ఓ సంచలనమని తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ షేక్ నూరిఫాతిమా అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తెల్ల వారు జామున నియోజకవర్గ పరిధిలోని పాత బస్టాండ్ సెంటర్, హిమని సెంటర్, రాజీవ్ గృహ కల్ప రోడ్డు, గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఇతర కూడలిలో నివాసముంటున్న పేదలకు ఆమె దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పేదలకు దుప్పట్లు పంపిణీతో పాటుగా స్థానిక మల్లికార్జునపేటలో ఉన్న సెయింట్ ఆన్ మనో వికాస కేంద్రంలో వైసీపీ మాజీ నగర యువజన విభాగం అధ్యక్షులు ఎలికా శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వికలాంగులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేసిన చేసినట్లు ఆమె వెల్లడించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గాలితో సునామీ సృష్టించిన జననేత 2029 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవాలని ప్రార్థిస్తున్నట్లు ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రేపు వెంకటేశ్వర గుప్తా జయంతి

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 22న విద్యాదానకర్ణ యక్షగాన కళానిధి, కులపతి, హరికథ ఆచార్య తెలనాకుల వెంకటేశ్వరగుప్తా భాగవతార్ 113వ జయంతి ఉత్సవాలు హరికథ, బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం తెనాలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బెజ్జంకి నాగమణి, వి.సత్యవతి, సిహెచ్. శివపార్వతిలు ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి మారీసుపేటలోని శ్రీబాలాత్రిపుర సుందరి సమేత శ్రీచంద్రమౌళేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రముఖ హరికథా కళాకారులచే హరికథలు, బుర్రకథలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 8 గంటలకు జయంతి సభ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ప్రముఖుల ఉపన్యాసాలు ఉంటాయని చెప్పారు. శ్రీ తెలనాకుల వెంకటేశ్వర గుప్తా లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డును బుర్రా పద్మనాభ శర్మ భాగవతులకు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

అమిత్‌షా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, పలు దళిత, బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ శిల్పి, నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనేక రూపాల్లో భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం సాయంత్రం లాడ్జి సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పలు దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని భీమసేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి. పీవీ రమణయ్య, గంట ప్రభుదాస్. చాట్ల టెన్నిస్‌రాయ్, తాడికొండ నరసింహారావు, డి.సుధాకర్, సీహెచ్.వాసు. శిఖ సురేష్, కె.జయసుధ, కె.నాగేశ్వరరావు, చెరబండరాజు, బత్తుల విల్సన్, వినయ్, రమణ, విప్పర్ల ముత్తయ్య, మంచాల జోసెఫ్, ఎన్.పోతురాజు, వేల్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి బాటలో పల్లెలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఇదేళ్ల వైసీపీ పాలనలో శంకుస్థాపన మాత్రమే పరిమితమై నిర్లక్ష్యంకు గురైన నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుండి పంచాయితీ కి వెళ్లే ప్రధాన రహదారి ఇది... ఆక్రమణలకు గురై రహదారి కుంచించుకు పోయి ఎదురుదురుగా రెండు వాహనాలు వస్తే తప్పుకోవటానికి వాహన చోదకులు, గ్రామస్తులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించింది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. పల్లె పండుగలో భాగంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రూ.50 లక్షలతో అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుండి పాలకేంద్రం వరకు శంకుస్థాపన చేసిన సిసి రహదారి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. సంక్రాంతి పండుగ నాటికీ రహదారి ని వినియోగం లోకి తీసుకు వచ్చేటందుకు జిల్లా టీడీపీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులను నాయకులతో కలసి పర్యవేక్షిస్తున్నారు.

కేఎల్‌యూలో శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని కెఎల్ బిజినెస్ స్కూల్ అధ్వర్యంలో అఖిల భారత సాంకేతిక మండలి వారి సహకారంతో కంపెనీలు, జాతీయ లక్ష్యాలు వికసిత్ భారత్ నిర్మాణంలో సామాజిక బాధ్యతలు అనే అంశం పైన ఆన్ లైన్ ద్వారా శిక్షణా తరగతులను నిర్వహించారు. ఎం.హెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో కంపెనీలు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని కంపెనీ యాజమాన్యాలకు సూచించారు. బిబిఎ విభాగాధిపతి డాక్టర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థినీ, విద్యార్థులు వికసిత్ భారత్ నిర్మాణంలో తమ వంతుకర్తవ్యాలను నిర్వర్తించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, ఆర్అండ్‌డి డీన్ డాక్టర్ బిటిపి.మాధవ్, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ కె.హేమదివ్య, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శాంతకుమారి, నైజీరియాకు చెందిన ప్రొఫెసర్ అజిత్ కుమార్‌తో పాటు పలువురు విదేశాలకు చెందిన పలు యూనివర్శిటీల ఆచార్యులు పాల్గొన్నారు.

రేపు పెనుగొండకు అభినందన సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన సందర్భంగా జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో అభినందన సభ జరుగుతుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, ప్రముఖ రచయిత్రి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. సుశీ లమ్మ, హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి యల్లాప్రగడ మల్లికార్జున రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. పెనుగొండ లక్ష్మీనారాయణ 1972 నుండి అరసం లో పలు బాధ్యతలు నిర్వహించి 2023లో జాతీయ అధ్యక్షుడుగా ఉన్నా రని, 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రారంభించారని, దీపిక గ్రంథం తెలుగు పరిశోధకులకు కరదీపిక లాంటిది అన్నారు. పెను గొండ లక్ష్మీనారాయణ పల్నాడు జిల్లా లోని నూజెండ్ల మండలంలో గల చెర్వు కొమ్ముపాలెంలో జన్మించి, న్యాయవాదిగా పని చేస్తూ అంచలంచెలుగా ఎదిగి అరసం జాతీయ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఈ నేపథ్యంలో పెనుగొండ లక్ష్మీనారాయణ అభిమానులు, తెలుగు భాషా ప్రియులు అభినందన సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఏఎన్‌యూలో డీజీపీ పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయానికి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సిహెచ్ ద్వారకా తిరుమలరావు శనివారం రానున్నారు. వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఉదయం 10.30 గంటలకు ఆయన పర్యటన ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమంకు ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షత వహిస్తారు. గౌరవ అతిథులుగా ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య కె.రత్న షీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహచలం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి తదితరులు హాజరుకానున్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

విశాలాంధ్ర-దుగ్గిరాల : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అహంకారంతో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దుగ్గిరాల పోలీస్‌స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అమిత్ షాను వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, ఏ.సాంబయ్య, సిహెచ్ రాజశేఖర్, వి.కమలాకర్ రావు, పి.సిరాజు, ఎం.కోటేశ్వరరావు, వి.పంతులు, వి.నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరవిందలో క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి: అరవింద స్కూల్స్, కుంచనపల్లి లో ఈ సంవత్సరం క్రీడా దినోత్సవ సంబరాలు అంబ రాన్ని అంటాయి. ముఖ్యఅతిథిగా పాపులర్ షూమార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు చుక్కపల్లి అరుణ్ హాజరయ్యారు. పిల్లలు తమ కవాతులు, విన్యాసాలతో ముఖ్య అతిధులను స్వాగతించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆటల పై తనకి గల మక్కువని అలాగే విద్యలో క్రీడల భాగస్వామ్యాన్ని విద్యార్థులకి తెలియచేసారు. మరో ముఖ్యఅతిధి చేతుల మీదుగా జిల్లా రాష్ట్ర స్థాయిలలో రాణించిన అరవింద విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. అరవింద స్కూల్స్ డైరెక్టర్ ఇంద్రాణి, చైర్మన్ అరవింద్, నవ్య క్రీడల పట్ల వారి అవగాహన అనుభూతులను పిల్లలతో పంచుకొని అరవిందలో జరిగిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకి సర్టిఫికెట్స్ మెడల్స్‌తో ప్రశంశించారు.

'స్నేహిల్ స్పీచ్ అండ్ హియరింగ్'లో క్రిస్మస్ వేడుకలు



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేట హోండా షోరూం ఎదురుగా ఉన్న డాక్టర్స్ ప్లాజాలో ఉన్న 'స్నేహిల్ స్పీచ్ అండ్ హియరింగ్ రిహేబిలిటేషన్ సెంటర్‌లో ఆ సెంటర్ నిర్వాహకురాలు, ఆడియాలజిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ డాక్టర్ ఆర్. శిరీష ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష్ హాస్పటల్ సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి ముందస్తు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడియాలజిస్ట్ మోహన్ కుమార్, మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

డీఆర్‌డీఏలో సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మహోన్నత దేవుడని అన్నారు. క్రీస్తు మార్గం ఆచరణీయమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గేయాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సెమీక్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.నిర్మల, ఎండీఓ కె.మృత్యుంజయబాబు, డీఆర్‌డీఏ జిల్లా ఉన్నతి కో-ఆర్డినేటర్ జీవన్, ఏపీఎం సోమశేఖర్, నరసరావుపేట ఏపీఓ భరత్, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, మండల నాయకులు మాదినేని శ్రీనివాసరావు, కొత్తపల్లి జయ, డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభి వృద్ధి సాధించాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆరుగురు పేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం.. తద్వారా సమాజం అన్ని విధాలా ప్రగతి సాధిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్ర మానికి క్లబ్ పూర్వ అధ్యక్షురాలు పల్లపోతుల విజయ లక్ష్మి, పోతినేని పద్మావతి, సభ్యులు కందిమల్ల భారతి, మండవ పద్మావతి, డాక్టర్ వరలక్ష్మిలు 2 కుట్టు మిషన్లు, మిగిలిన సభ్యుల ఆర్థిక సహకారం అందించినట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నార్నే జయలక్ష్మి, కుట్టు మిషన్ల దాతలు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వినుకొండ : గుంటూరు నగరంలోని ఏటుకూరి రోడ్డు వివాహ కన్వర్షన్ సెంటర్ నందు ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి గుంటూరు- కృష్ణా జిల్లాల పట్టభద్రులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పనిసరిగా పట్టభద్రులందరూ సమావేశానికి హాజరుకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు కోరారు. సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర రావు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు భూపతి రావు తెలిపారు.

అలుగుమల్లెపాడులో రెవెన్యూ సభ

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని అలుగుమల్లెపా డులో శుక్రవారం అధికారులు రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. మూడో సచివాలయం పరిధిలోని ఈ గ్రామానికి చెందిన 15 మందికి పైగా రైతులు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు ఇచ్చారు. వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ కుటుంబరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - వినుకొండ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) వినుకొండ సబ్ డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు ఎస్కే జానీ భాష అధ్యక్షతన వినుకొండ శివయ్య భవన్‌లో జరిగింది. సబ్ డివిజన్ పరిధిలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస రావు, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు బుదాల శ్రీనివాస రావు, వ్యవసాయ రైతు సంగం నాయకులు ఉలవలపూడి రాము పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, కార్మికులకురావలసిన 2022 సంవత్సరం పి.ఆర్.సి అరియర్స్‌ను ఇవ్వాలని కోరారు. బుదాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్స్ బిగించే ఆలోచనను ప్రభుత్వం విరమిం చాలని, స్మార్ట్ మీటర్స్ బిగించే ప్రయత్నం చేస్తే ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్మికులు చేయు పోరాటాలకు అన్ని విధాలుగా ఏఐటీయూసీ అండగా ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తుంది అన్నారు. ఉలవలపూడి రాము మాట్లాడుతూ రైతుల వ్యవసాయ బోర్ కనెక్షన్లకు విద్యుత్ మీటర్స్ బిగించిరాదని, నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినుకొండ సబ్ డివిజన్ కార్మికులు కొటారి కృష్ణ, భగవాన్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత పెనుగొండకు అభినందనలు



విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చినందుకు సీపీఐ దాచేపల్లి సీనియర్ నాయకుడు, పింఛనుదారుల సంఘం మండల శాఖ కార్యదర్శి బుర్రి కృష్ణారెడ్డి, అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, దాచేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు కోసూరి రవికుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన రచించిన దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుంటూరులో న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా పనిచేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. గతేడాది జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన ఆయన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 21 భాషలకు గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన విషయం విదితమే. వచ్చే ఏడాది మార్చి 8వ ఢిల్లీలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన దీపిక అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి అవార్డుకు ఎంపికైనందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో అన్నదాతలు ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షానికి తడిసినందున వాటిని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని పల్నాడు రైతు సంఘం కన్వీనరు కోలా నవజ్యోతి డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర 100 కిలోల బస్తా రూ. 2300లు ఉండగా, ప్రైవేట్ వ్యాపారులు కేవలం రూ.1800లకే కొనుగోలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కావున గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని కోరారు. ఇదిలా ఉండగా దాచేపల్లి వ్యవసాయాధికారి పాపకుమారి శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత రైతులతో మాట్లాడారు. ఆ తర్వాత విలేకర్లతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతుల నుంచి ఖచ్చితంగా కొనుగోలు చేస్తామని అన్నారు.

పల్లెల్లో ప్రగతి బాటలు

విశాలాంధ్ర-రెంటచింతల: కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం పలుమార్లు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి బాటలు వేసింది. అందులో భాగంగానే ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల కేంద్రమైన రెంటచింతలలోని రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా దుర్గంధమయమై జనం నడవలేని పరిస్థితి. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు నిధులు కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు రానున్న సంక్రాంతి నాటికి పూర్తిగానున్నాయి.

పెదకంచర్లలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం పెదకంచర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు రెవెన్యూ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు నందు 39 అర్జీలు వచ్చాయి.

షరీఫ్, వలి సంస్మరణ సభ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో మానవ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ట్రెజరర్ జంపకానాల షేక్ షరీఫ్ మరో సభ్యులు స్టార్ వలీ సంస్మరణ సభ రైల్వే స్టేషన్ వద్ద జరిగింది. ఈ సభకి చామర్తి భవాని శంకర్ అధ్యక్షత వహించారు. వారికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ పి.వి.సురేష్ బాబు మాట్లాడుతూ షరీఫ్, వలీ మా మానవ సేవ సమితికి చేసిన సేవలు మర్చిపోలేమని వారి మరణం మమ్మల్ని ఎంతో దుఃఖానికి దారితీసింది అన్నారు. ప్రముఖ న్యాయవాదులు పి.జే. లుకా, సి. హెచ్.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ మానవ సేవ సమితి వారు వినుకొండ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం తీసుకున్నందుకు సంస్థ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. కూచి రామాంజనేయులు జస్టిస్ పాల్గొని షరీఫ్, వలి వ్యక్తిత్వాన్ని, మంచి మనిషిలు అని మానవ సేవా సమితితో వారికున్న అనుభూతులను గుర్తు చేశారు. 15 ఏళ్ల నుంచి మానవ సేవా సమితి సేవా కార్యక్రమాలు వినుకొండ ప్రజలు మర్చిపోరని, పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దాచేపల్లి నగర పంచాయతీ సహా గ్రామీణ మండలానికి చెందిన దళిత, బడుగు, బలహీన వర్గాల నాయకులు తీవ్రంగా ఖండించారు. వారు శుక్రవారం నారాయణపురంలో విలేకరులతో మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే మీకు హోంమంత్రి పదవి వచ్చిందని తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపర్చిన మీరు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వారిలో పోలే సుధీర్, పరిమి బాబు, కొండవీటి కొండలురావు, చింతల దానియేలు, మేడి సుగుణరావు, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ సైదులు, కొమ్ము కరుణాకర్, ముంద్రా శ్రీనివాసరావు, బొల్లంపల్లి మరియానందం తదితరులు పాల్గొన్నారు.

కాలువలో గల్లంతై శవమై తేలాడు..

విశాలాంధ్ర-రెంటచింతల: ఈతకి వెళ్లి కాలువలో పడి గల్లంతైన విద్యార్థి శుక్రవారం శవమై తేలాడు. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన తాటిపాళ్ళ కోటేశ్వరరావు(14) రెంటచింతలలోని బాల వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 18వ తేదీన మాచర్ల సమీ పంలో నివాసముంటున్న వాళ్ళ అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. సమీపంలోని బొంబాయి కంపెనీ కాలువ వద్దకు ఈతకు వెళ్లిన విద్యార్థి నీటమునిగి ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం రిజర్వాయర్ లో విద్యార్థి మృతదేహం లభ్యమైంది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి దుర్మరణానికి స్కూల్ యాజమాన్యం సంతాపం వ్యక్తం చేసి సెలవు ప్రకటించారు.

సాగర్ కుడి కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కాంతారావు

విశాలాంధ్ర-దాచేపల్లి: నాగార్జున సాగర్ కుడి కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా గురజాల నియోజకవర్గం పులిపాడుకు చెందిన పులుకూరి కాంతారావు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. దాచేపల్లి మండలం రామాపురం మేజరు కాల్వ డీసీ చైర్మన్ అయిన పులుకూరి కాంతారా వును తాజాగా ఈ పదవి వరించింది. దాంతో సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పులుకూరి కాంతారావుకు ఈ పదవి రావడానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రధాన పాత్ర పోషించారు. ఎమ్మెల్యేలు, డీసీ చైర్మన్లు సహా అందరినీ సమన్వయపర్చి ఎన్నిక ఏకగ్రీవం కావడానికి చక్రం తిప్పారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని జాషువా కళాప్రాంగణ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో బి జి ఆర్ మైనింగ్ ఇన్ఫ్రా వారి ఆర్థిక సహాయంతో 15 మంది పేద మహిళలకు సుమారు ఒక లక్ష ముప్పై వేలు ఖరీదు చేసే 15 కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ పి.వి.సురేష్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి తాతయ్య

విశాలాంధ్ర – గుడివాడ : సీపీఐని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాల యంలో ఏఐటీయూసీ, సీపీఐ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి టి. తాతయ్య మాట్లాడుతూ ఈ నెల 26న జరిగే సీపీఐ శతజయంతి ఉత్సవాలను గుడివాడ నియోజవర్గంలో ఘనంగా నిర్వహించాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త కృషి చేయాలన్నారు. ఏఐటీయూసీ, 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, పేదల ఇళ్ళ స్థలాలు, రేషన్ కార్డులు, తదితర సమ స్యలపై పార్టీ పిలుపు మేరకు పోరాటాలు చేయాలన్నారు. అనంతరం షేక్ మోసకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సహాయ కార్యదర్శి చింతలూరి సత్య నారాయణ, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయ కులు కె.సురేష్, స్వామి, అంజి, పద్మారావు, రంగారావు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర–ఏకొండూరు : పేద ప్రజల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని టిడిపి ఏ కొండూరు మండలం పార్టీ అధ్యక్షులు గద్ది కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఏ కొండూరులో స్థానిక పత్రిక విలేకరులతో మాట్లా డుతూ టీడీపీ ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల అనతికాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం ముమ్మరంగా జరుగుతుందని నామినేటెడ్ పదవుల విషయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు సమన్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులను కేటాయించడం జరిగింద న్నారు. తిరువూరు నియోజకవర్గంలోని నాలుగు మండలంలో మౌలిక వస్తువుల రూపకల్పనకై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని స్థానిక శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి పాటు పడుతున్నారని తెలియ జేశారు. ఈ వారంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ నామినేటెడ్గా విజయ్ దుందభి మోగించిందన్నారు. అదే విధంగా ఏ కొండూరు మండలాన్ని తిరువూరు నియోజక వర్గ శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు దత్తత మండలంగా తీసుకొని విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంపొందించే విషయంగా తన వంతు కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో తిరువూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా కొలిక పూడి చర్యలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తిరువూరు నియోజకవర్గంలోని ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లి అత్యధిక శాతం నిధులను తీసుకువచ్చి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అలానే ఏ కొండూరు మండలంలో తాగు నీటిలో ఫ్లోరైడ్ సిలికా ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధులతో మరణించటాన్ని గుర్తించిన కొలికపూడి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలోనే జల్ జీవన్ పనులు ముమ్మరంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటు న్నారని వచ్చే మార్చి నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధమైన కృష్ణాజిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొలికపూడి ఆధ్వర్యాన ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందని గద్ది కృష్ణారెడ్డి తెలిపారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి డోలబాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం డెమొక్రటిక్ అసోసియేషన్ 69/21, 2025వ సంవత్సరం వార్షిక క్యాలెండర్‌ను సచివాలయం మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అనేక కష్టాలు పడ్డారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉద్యో గులతో ప్రెండ్లీగా ఉండి వారి సమస్యలు పరిష్కరించటంతో పాటు అన్ని రకాలుగా ఉండగా ఉండే విధంగా చర్యలు చేపడతామ న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జి జోసెఫ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి కిషోర్ అప్పికట్ల, ఉపాధ్యక్షులు జి కిరణ్ కుమార్, ట్రెజరర్ టీ దుర్గ ప్రసాద్, విజయ నగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రశేఖర్, రాష్ట్ర ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె అనూష లత పాల్గొన్నారు.

నాంచారయ్య మాస్టారుకు నివాళులు

భౌతికకాయం ఏలూరు ఆశ్రమం ఆసుపత్రికి అందజేత

విశాలాంధ్ర – చల్లపల్లి : ఆరుపదుల ఉపాధ్యాయ జీవితంలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన నాంచారయ్య మాస్టారు ఆదర్శప్రాయులని పలువురు వక్తలు కొనియాడారు. అనారోగ్యంతో మృతిచెందిన వేములపల్లి వెంకట నాంచారయ్య మాస్టారి సంతాపసభ శుక్రవారం జరిగింది. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్కే ప్రసాద్, జడ్పీ మాజీ వైస్చైర్మన్ గొరిపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, ఎన్నారై దేవీ మీనాక్షి, పారిశ్రామికవేత్త గుత్తికొండ కోటేశ్వరరావు–విజయలక్ష్మి, విజయా ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఎన్.కోటేశ్వరి, డి. జవహర్, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు తదితరులు పాల్గొని నాంచారయ్య మాస్టారి భౌతికకాయానికి నివాళులర్పించారు. విజయా అకాడమీలో భౌతికకాయాన్ని ఉంచగా, ఉపాధ్యాయ బృందం నివాళులర్పించారు. తల్లి స్ఫూర్తితో మరణానంతరం నేత్రాలను ఎల్వి.ప్రసాద్ ఆసుపత్రికి అందించగా, భౌతికకాయాన్ని ఏలూరు ఆశ్రమం ఆసుపత్రికి అందచేశారు. నాగాయలంక సుదర్శి మానవతా సేవా సంస్థ ప్రతినిధి తలశిల రఘుశేఖర్ ఆధ్వర్యంలో నేత్రదానం, శరీరదానం కార్యక్రమాలు జరిగాయి. ఆశ్రమం ఆసుపత్రికి భౌతికకాయం తీసుకువెళ్లే వాహనానికి ముందువరుసలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీగా చల్లపల్లి పురవీధుల్లో వీడ్కోలు పలికారు.

నేడు రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర– విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట–2,3 సచివాలయాల పరిధిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 3వ సచివాలయం వద్ద ఈ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. భూమి సంబంధిత సమస్యలు ఉన్న రైతులంతా ఈ సదస్సులో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

పోలీసుల పేరుతో దోపిడీకి పాల్పడిన నలుగురి అరెస్టు

– రూ.25.57లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర–విజయవాడ (క్రైం): పోలీసులమని చెప్పి దోపిడీకి పాల్పడిన నిందితులను విజయవాడ సీసీయస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25.57లక్షల నగదును స్వాధీనం చేసుకు న్నారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మీడియా సమా వేశంలో సీపీ రాజశేఖరబాబు కేసు వివరాలను వెల్లడించారు. జగ్గయ్య పేటకు చెందిన బంగారం వ్యాపారి వద్ద కృష్ణ అనే వ్యక్తి గుమస్తాగా పని చేస్తున్నాడు. ఈ నెల 11వతేదీన బంగారం కొనుగోలు చేసేందుకు చెన్నై బయలుదేరారు. ట్రైన్ మిస్ కావడంతో కారు బుక్ చేసుకుని విజయ వాడకు వచ్చాడు. గుర్తు తెలియని వ్యక్తులు వైట్ టీ షార్ట్, ఖాకీ రంగు ఫ్యాంట్ ధరించి పోలీసులమని అంతా డబ్బు ఎక్కడికి తీసుకెళ్తారని ఆ డబ్బు అధికారులకు చూపించి వస్తామని చెప్పి పరారైయ్యారు. ఎంతకీ రాకపో వడంతో బీపీ పెరిగి పడిపోయాడు. క్యాబ్ డ్రైవర్ అతనిని జగ్గయ్య పేట ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కుదటపడిన తరువాత సత్యనారాయ ణపురం పోలీసు లకు వచ్చి బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేసిన సీసీయస్ పోలీసులు సీతారాం పురంకు చెందిన చేగు పార్థసాయి (320. వించిపేటకు చెందిన పటాన్ సుభాన్ ఖాన్(45), బీఆర్టీసీ రోడ్డుకు చెందిన శాంతి(45), పాత రాజరాజే శ్వరిపేటకు చెందిన రౌడీ షీటర్ హజరుద్దీన్ అలి యాస్ చోటూ(34)ను అదుపులోకి తీసుకున్నారు. పథకం ప్రకారమే డబ్బులతో వస్తున్నారని సమాచారంతో పోలీసుల అవతారం ఎత్తి పోలీసులమని బెదిరించి దోపీ డీకి పాల్పడ్డారని పోలీసులు నిర్ధారిం చారు. ఇబ్రహీపట్నంకు చెందిన వంశీకృష్ణంరాజు పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుంచి రూ.25.57లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. సీసీయస్ అధికారులను, సిబ్బందిని సీపీ రాజశేఖరబాబు అభినందించారు. డీసీపీ తిరుమలేశ్వరావ్డి, క్రైం ఏడీసీపీ రాజారావు, ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

'జాన్సీసాబు'కు సావిత్రిబాయ్ ఫూలే పురస్కారం

విశాలాంధ్ర – బంటుమిల్లి : ఎంతో మంది చిన్నారులకు నాణ్యమైన విద్యను బోధించి దేశ విదేశాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కృషి చేసిన సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు జాన్సీ సాబు "సావిత్రి బాయ్ పూలే" జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం ఆనంద దాయకమని సెయింట్ జాన్స్ పాఠశాల డైరెక్టర్ సాబు జాన్ శుక్రవారం పత్రిక ముఖంగా తెలిపారు. విద్యారంగంలో విశేష కృషి చేస్తు అనేక మంది విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతూ వివిధ రంగాలలో, దేశ విదేశాలలో అత్యున్నత

స్థితిలో నిలిపి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి విద్యా ప్రదాతగా గుర్తింపును సొంతం చేసు కున్న ఆదర్శమూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జాన్సీసాబు అని అన్నారు. ఈ పురస్కారాన్ని జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా 2025 సం. జన వరి 5వ తేదిన గుంటూరులో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తారని డైరెక్టర్ సాబు జాన్ తెలిపారు. ఇంతటి మహోన్నత పురస్కా రానికి ఎంపికైన పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జాన్సీసాబు ను ఆ పాఠశాల పూర్వ విద్యార్థి,పెడన నియో జకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యా యినీ, ఉపాధ్యా యులు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని ఉన్నత పదవులలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్న పూర్వ విద్యార్థులు గ్రామాలలోని ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ఆహ్లాద వాతావరణాన్ని కల్పించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర–విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమి షనర్ నగర పర్యటనలో భాగంగా బృందావన కాలనీ, ఆయుష్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అనుగుణంగా ఉన్న స్థలాలను గుర్తించి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకవల్, చీఫ్ సిటీప్లానర్ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, అసిస్టెంట్ సిటీప్లానర్ మోహన్‌బాబు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులలో ఐదు అర్జీలు

విశాలాంధ్ర–కూచిపూడి: మొవ్వ మండలం వేములమడ, కూచిపూడి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో5అర్జీలు అందినట్లు తాసిల్దార్ కే మస్తాన్ తెలిపారు. వేములమడ గ్రామంలో మండల స్థాయి అధికారులతో పాటు ప్రత్యేక అధికారి డి విజయవర్ధనరావు పాల్గొనగా కూచిపూడి లో సర్పంచ్ కె వెంకటరమణ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో తాసిల్దార్ కే మస్తాన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పి జగన్మోహన్‌రావు, డి.టి(రెగ్యులర్) సిహెచ్ రఘురాం, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు, ఆర్ ఐ ఏ విజయ దుర్గ, కూచిపూడి పంచాయతీ కార్యదర్శి కె పుష్పనాథం,వీఆర్వో ఎం.ఖాశింతోపాటు చిన ముత్తేవి, అవురుపూడి, మంత్రి పాలెం, మొవ్వ–1, మొవ్వ–2 సచివాలయాల వీఆర్వోలు,కూచిపూడి సచివాలయ సర్వేయర్ ఎం.ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

యువత పురోగతి సాధించాలి

– ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి: వినూత్న ఆలోచనలు ఆవిష్కరణలతో యువత పురోగతి సాధించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. చల్లపల్లికి చెందిన విజయ క్లినికల్ లేబరేటరీ నిర్వాహకులు మంచికంటి వెంకట సత్యకిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ఆయుర్వేద సంబంధిత ఉత్పత్తులు విజయా బామ్, పెయిన్ రిలీఫ్ ఆయిల్, సమ్మర్ టాల్కం పౌడర్‌ను శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే కార్యాలయంలో బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. యువతను ప్రోత్సహిస్తే పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, ఇలాంటి కుటీర పరిశ్రమలు మరిన్ని రావాలని కోరారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జల్లూరు ప్రసాద్, కొత్త శ్రీనివాసరావు, చిట్టాబాబి, పీటర్, నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావ్, దళిత చైతన్యవేదిక అధ్యక్షుడు బుల్లా కిషోర్ పాల్గొన్నారు.

ముగిసిన సమ్మెటివ్-1 పరీక్ష

విశాలాంధ్ర- కూచిపూడి : ఈ నెల 11 నుంచి ప్రారంభమైన సమ్మెటివ్-1 (ఆరు నెలల పరీక్షలు) శుక్రవారం ంతో ముగిశాయి. ఈనెల 16వ తారీకు జరిగిన లెక్కల పేపరు యూట్యూబ్‌లో విడుదల కావడంతో రద్దు చేసిన ఆరోజు పరీక్షను శుక్రవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష పేపర్ పోలీస్ స్టేషన్ నుంచి తెచ్చిన మాదిరిగానే ఈ నెల17వ తారీకు నుంచి ఒకటి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన పరీక్ష పేపర్లను సైతం ప్రభుత్వాదేశాలతో పోలీస్ స్టేషన్ నుంచి తీసుకొచ్చారు. గూడూరు పోలీస్ స్టేషన్లో నుంచి ఆయా సీఆర్పీలు తీసుకురాగా పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ-1,2. అధికారులుఎన్ శివశంకరరావు, కేశ్రీలక్ష్మి పరిశీలించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - గుడివాడ : శనివారం గుడివాడ పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని మార్వాడి గుడి, శ్రీరామపురం, చేపల మార్కెట్, భీమేశ్వరస్వామి ఏరియా, ముబారక్ సెంటర్, బంటుమిల్లి రోడ్డులో కొంతభాగం, నెహ్రూచౌక్, 1టౌన్ పోలీసు స్టేషన్ నుండి శరత్ థియేటర్ ప్రాంతలలో శనివారం ఉదయం 8.30 ని॥ల నుండి1 గం. వరకు, విద్యుత్ లైన్స్, సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా అంతరాయం కల్గుతుందని తెలిపారు.

విజయవాడ డివిజన్‌కు ఇంధన పరిరక్షణ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్‌కు రెండు రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డులు లభించటం సంతోషకరంగా ఉందని డీఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు.ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ బంగారు, రైల్వే హాస్పిటల్ 2024 సంవత్సరానికి కమర్షి యల్ బిల్డింగ్ విభాగంలో బంగారు,రజతాలను గెలుచు కుంది. శుక్రవారం ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు-2024 కింద ఉత్తమ ఇంధన పొదుపు పద్ధతుల కోసం 2024 సంవత్సరానికి భవనాల కేటగిరీలో ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీటీసి) బంగారు అవార్డును, రైల్వే హాస్పిటల్, విజయవాడ భవనాల విభాగంలో రజత పురస్కారాన్ని రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్, ఏడిఆర్ఎం (ఆపరే షన్స్) శ్రీనివాసరావు కొండ, రైల్వే హాస్పిటల్ సిఎంఎస్ డాక్టర్ ఎం. సౌరిబాల, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(మెయిం టెనెన్స్) టి.సురేష్‌బాబు అవా ర్డులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంధనం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ (ఐఎఎస్), ఏపి జెన్‌కో & ఎండి,ఎన్ఆర్ఈడిసిఏపి కెవిఎన్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ విజయవాడ డివిజన్ లో 2024 డిసెంబర్ 14-20 తేదీల మధ్య జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు నిర్వహి స్తున్నామని, ఇంధన సామర్థ్య పద్ధతులు మరియు కరెంట్ పొదుపు చర్యలపై విస్తృత అవగాహన కోసం అన్ని శాఖలు, డివిజన్ అంతటా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. సౌరశక్తి వినియోగం, ఎల్ఈడీ ఫిక్చర్ల వినియోగం ద్వారా డివిజన్‌లో సంవత్సరానికి 21.09 లక్షల ఎలక్ట్రికల్ యూనిట్లు ఆదా అవుతు న్నాయని, తద్వారా రూ. 2.04 కోట్లు. విజయవాడ డిఆర్ఎం శ్రీ నరేంద్ర ఎ. పాటిల్, డివిజన్‌కు గుర్తింపు తెచ్చిన విద్యుత్ శాఖను అభినందించారు. మానవజాతి ఆరోగ్యం, శ్రేయస్సుకు తోడ్పడటానికి సహజ వనరులను సంరక్షించడానికి, ప్రపంచ పర్యావరణ వ్యవస్థ లను రక్షించడానికి శక్తి సమర్థవంతమైన పద్ధ తులు ద్వారా సౌరశక్తిని ఉపయోగించడం చాలా అవసరమ న్నారు. రైల్వే అధికారులకు అవార్డులను అందజేశారు. సీనియర్ డిఇఇ /ఎం టి.సురేష్‌బాబు మాట్లాడుతూ డివిజన్ కు రాష్ట్ర ఇంధన సంరక్షణ అవార్డులు రావడం పట్ల ఎంతో సంతోష ంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డులను సాధించడంలో అత్యుత్తమ మద్దతు, మార్గదర్శ కత్వం అందించినందుకు డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ ,రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనాకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ.డబ్ల్యూ.ఎస్.చట్టబద్ధతపై సుప్రీం కోర్టు సమీక్షించాలి

బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు

విశాలాంధ్ర - ఘంటసాల : కేంద్ర ప్రభుత్వం అగ్రకుల పేదలకు, ఈ.డబ్ల్యూ.ఎస్.రిజర్వేషన్ల పేరిట 10 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి, పార్లమెంటులో 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ, చట్టం చేయడం, రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమంటూ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం ఘంటసాలలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే జగదీష్ స్వగృహంలో శంకర్ రావు విలేకరులతో మాట్లాడారు. రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించ కూడదన్న సుప్రీంకోర్టు పరిమితిని 10 శాతం ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్లతో మించి పోతున్నప్పుడు, సుప్రీం తానిచ్చిన తీర్పును తానే అతిక్రమించినట్లు కాదా? అని వారు ప్రశ్నించారు. రాజ్యాంగ విరుద్ధమన్న సుప్రీం, నేడు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఎలా సమర్థిస్తుందని ప్రశ్నించారు. అందుకే కేశవానంద భారతి కేసు 13 మంది జడ్జీలతో విచారించినట్లే, మా అభ్యర్థనను సుమోటోగా స్వీకరించి, 9 మంది న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పరచి, 103వ రాజ్యాంగ సవరణను, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టబద్ధతను, పునః సమీక్షించి, అణగారిన రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాల్సిందిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి శంకర రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అందే జగదీష్, ప్రముఖ బీసీ నాయకులు కేశన కోటేశ్వర రావు, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, నియోజకవర్గ కార్యదర్శి ఆత్మూరి సీతారామరాజు, ఉడతా చిత్తరంజన్ సాయి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ టీమ్‌కు డీఆర్ఎం క్రికెట్ ట్రోఫీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ టీమ్ 8వ డిఆర్ఎం కప్- ఇంటర్-డిపార్ట్ మెంటల్ క్రికెట్ ట్రోఫీని సొంతం చేసుకుంది, దీనిని డిఆర్ఎం చేతుల మీదుగా అందజేశారు. విజయవాడ డివిజ న్‌లోని అన్ని విభాగాల కోసం 8వ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని రైల్వే స్టేడియంలో ఈనెల 12 నుండి 20 వరకు నిర్వహించింది.సిబ్బందిని క్రీడలు ఆడేలా ప్రోత్సహిం చేందుకు ఉద్యోగుల కోసం ఈ ఇంటర్-డిపార్ట్‌మెంటల్ క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహించింది.ఈ టోర్నమెంట్‌లో కింది బ్రాంచ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 13 జట్లు పోటీపడ్డాయి.అన్ని క్రికెట్ మ్యాచ్‌లు ఒక్కో జట్టుకు 20 ఓవర్ల చొప్పున నాకౌట్ పద్ధతిలో జరిగాయి. సెమీఫైనల్స్, ఫైనల్స్‌లోని మ్యాచ్‌లు ప్రతి జట్టుకు 20 ఓవర్ల పరిమితిని కలిగి ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ శుక్రవారం ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ విభాగం-రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ జట్ల మధ్య జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ విభాగం జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. విజేత కెప్టెన్ కె.సాగర్, ఇతర టీం సభ్యులకు ట్రోఫీని డిఆర్ఎం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన ఆటను ప్రదర్శ ంచిన అన్ని బృందాలను అభినందించారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి సిబ్బంది శారీరక శ్రమ విలువను పెంపొందిం చు కోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్,డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి వల్లేశ్వర తోకల,ఏడిఇఇ (ఆపరేషన్స్) ఎం.రవితేజ, ఎఎస్‌సి జి.మధు సూధన్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ది.21-12-2024 శనివారం ఉ॥ 11 గం॥లకు గవర్నర్‌పేట బ్రాంచ్ నందు 75.00 గ్రాములు, ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 533.00 గ్రాములు, రామవరప్పాడు బ్రాంచి నందు 92.00 గ్రాములు, సత్యనారాయణపురం బ్రాంచి నందు 36.00 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికీ మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి ప్రూఫ్ వెంట తీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొలకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు, అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ
సెల్: 88851 22377

గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోను మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు బయో టెక్నాలజీ గెస్ట్ లెక్చరర్‌గా పనిచేయుటకుఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి తెలిపారు. పీజీ నందు 55 శాతం మార్కులుతో ఉత్తీర్ణత పొంది యూజీసీ, నెట్, పీ. హెచ్. డి.పూర్తి చేసిన అభ్యర్థు లకు ప్రాధాన్యత ఇవ్వను న్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 20 25వ సంవత్సరం జనవరి 2వ తేదీ బయోడేటా, ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్‌తో మొవ్వ లోని కళాశాలకు ఉదయం 10 గంటలనుంచి జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

CHANGE OF NAME

SHAIK FATHIMA (Old name) W/O SHAIK MASTAN, Resident of D.No:8/233, Patha tiruvuru, Tiruvuru PO and MDL, NTR Dist-521 235, AP. I have changed my name as SHAIK FATHIMUNNISA(New Name),W/O SHAIK MASTAN, Hereafter my name is known as SHAIK FATHIMUNNISA (New name),W/O SHAIK MASTAN.

ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గుడివాడ : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మారు మూల గ్రామాల ప్రజలకు సైతం సురక్షిత త్రాగునీరు అందించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలం లోని బొమ్ము లూరు గ్రామలో రూ.56 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న 60వేల లీటర్ల సామర్థ్యం గల హెడ్ వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. నూతన వాటర్ ట్యాప్‌ల ద్వారా ప్రజలకు తాగునీటిని విడు దల చేశారు. ట్యాంక్ నిర్మాణానికి స్థలం దానం చేసిన గ్రామస్తుడు త్రినాధరావును అభినందిస్తూ దుశాలువాతో సత్కరించారు. విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగాకూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బొమ్ములూరు గ్రామంలో వీధి వీధికి పైప్ లైన్ ఇంటింటికీ కులాయి పనులు 90 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు అతి త్వరలో పూర్తికానున్నట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, తహసిల్దార్ రామకోటేశ్వర రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఆర్.ఐ నాగబాబు, ఈఓపిఆర్డి శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి కె.రామ్మోహన్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజ్, టిడిపి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ అన్వర్ షేక్‌కు బహుమతులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురం ప్రాంతానికి చెందిన హైకోర్టు న్యాయవాది డాక్టర్ అన్వర్ షేక్, రాష్ట్ర హైకోర్టు 2023-2024 సంవత్సరానికి నిర్వహించిన ఆటల పోటీల్లో కబడ్డీ, రన్నింగ్, డిస్కస్ త్రో ఈవెంట్లలో పలు బహుమతులు గెలుచుకున్నారు. ఆయన 30 గ్రాముల రజత నాణేలు మరియు మోమెం టోను గెలుచుకున్నారు. ఈ బహుమతులు రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణ మోహన్ సీని యర్ కౌన్సిల్ పట్టాభి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు నైనాల జైసూర్య, కె. సురేష్‌రెడ్డి, రవిచీమలపాటి, సుమతి జగదామ్, బి. వి.ఎల్.ఎన్.చక్రవర్తి, బి. కృష్ణ మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర హైకోర్టు నిర్వహించే ఆటల పోటీల్లో భాగ స్వామి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె. చిదంబరంను నేతృత్వంలో, సంఘం కార్యనిర్వహణా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.

పవర్‌లిఫ్టర్‌లో సత్యనారాయణకు బంగారు పతకం

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల హైదరబాద్‌లో జరిగిన ఇండియన్ పవర్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీలలో ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారుడు జి.సత్యనారాయణ బంగారు పతకం సాధించడం అభినందనీయమాని స్టేడియ కమిటి ఉపాధ్యక్షుడు, సంయుక్తా కార్యదర్శిలు యలవర్తి శ్రీనివాసరావు, కిలారపు రంగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో పతకం సాధించిన సత్యనారాయణను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్‌లో సత్యనారాయణ 74కేజీల శరీర బరువు విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో 225 కేజీలు బరువు నత్తి బంగారు పతకం సాధించడం స్టేడియం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర రావు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-బంటుమిల్లి : దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్య క్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని బంటుమిల్లి తహశీల్ధార్ భరత్ రెడ్డి అన్నరు.బంటుమిల్లి సచివాలయ నందు శుక్రవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ భరత్ రెడ్డి రైతులతో మాట్లడుతూ మండలంలోని ప్రతిగ్రామంలో భూ సమస్య లకు శాశ్వత పరిష్కారం అందించే విధంగా మీ భూమి మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు కార్యక్రమము నిర్వహిస్తోందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. రైతులు పలు సమస్యలపై 15 అర్జీలను అదికారులకు అందజేశా రని రెవిన్యూ కార్యాలయ సినియర్ అసిస్టెంట్ గౌరిశెట్టి శంకర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి ఝన్సీ, సుజ్ఞానం సతీష్, ఇల్లూరి లీలాకృష్ణ, ఎంపిటిసి ఎం డి కమల్ భాష, ఎం డి నూరు, ర్యాలి సత్యనారాయణ రైతులు పాల్గోన్నారు.

ఘనంగా పైడమ్మ జాతర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పూర్వం 1600 శతాబ్దంలో పైడమ్మ అమ్మవారు తోట వారి ఆడపడుచుగా జన్మించి దాసు వారి కోడలిగా పేరు గాంచింది. ఒకానొక రోజున ఈ అమ్మవారు పెడన గ్రామంలో గల కృష్ణమ్మ బావి వద్ద నీళ్ళు తెచ్చుకొనుటకు వెళ్ళగా అచ్చట కొంతమంది పోకిరి వారు ఒక స్త్రీని దుర్భాషలాడి, అసభ్యకరమైన మాటలతో నిందిస్తుండగా ఆ మాటలు అమ్మవారు వినలేక బాధపడుతూ భూదేవి మాతను తనలో ఐక్యం చేసుకొమ్మని అమ్మవారు ప్రార్థించి భావిలో దూకారు. అపుడు ఆ భూదేవి కరుణించి అమ్మవారిని తనలో ఐక్యం చేసుకున్న క్షణంలో భూమి కంపించగా శ్రీ పైడమ్మ అమ్మవారు భూదేవి మాత వడిలో చేరారు. కొంత కాలానికి ప్రస్తుతం శ్రీ పైడమ్మ ఆలయం వెనుక ఉన్న చెరువులో శిలారూపం అయిఉంది. పెడన గ్రామానికి వ్యవసాయ పనులు చేసుకోవడానికి వచ్చిన పరిసర గ్రామాల నుంచి వచ్చిన కూలీలు ఆ చెరువులో బట్టలు ఉతుక్కొనుచుండగా శిల రూపమై ఉన్న అమ్మవారి రాతిమీద బట్టలు ఉతుకుతున్న ఓ స్త్రీ కి అమ్మవారు పూని ఉల్లాసంతో ఒంటిమీదకు వచ్చి పుట్టింటి వారైన తోట వంశీయులు, అత్తింటి వారైన దాసు వంశీయులను ఇచ్చట గుడి కట్టించి ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ పూర్ణిమ నాడు మొదలుకొని 11 రోజులు శ్రీ అమ్మవారికి ఉత్సవాలు జరిపించ వలసినదిగా ఆమెద్వారా చెప్పినట్లుగా ప్రచారం ఉంది. పూర్వం శిడిబొమ్మగా మనిషిని ఉపవాసం ఉంచి ఆమనిషినే శిడి బొమ్మగా ఎడ్ల బండికి కట్టి ఊరేగించుకుంటూ ఆలయానికి వచ్చి మొక్కుబడులు తీర్చుకునేవారు బ్రిటీష్ ప్రభుత్వం వారి పరిపాలనలో అప్పటి జిల్లా కలెక్టర్ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చి శిడిబండికి మనిషిని, మనిషిని కట్టు ఆచారం భయంకరంగా ఉందని, ఆపద్ధతికి స్వస్థి చెప్పి శిడిబండికి శిడి బొమ్మలుగా బొమ్మను కట్టవలసినదిగా ఆదేశించిన తర్వాత నుండి ఈ నాటి వరకు శిడి బండ్లకు బొమ్మలు కట్టి మొక్కుబడు లు తీర్చుకొంటున్నారు. సంతానం లేనివారు ఆలయం చుట్టూ పాణాసారములు పడి న వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం వాడుకలో కలదు. అప్పటి పూర్వ ఆచారం ప్రకారం శ్రీ అమ్మవారు అలంకరణ రంగులు పూర్తయిన తర్వాత బందరు నుండి ఊరేగింపుగా మార్గశిర పౌర్ణమి రోజున కృష్ణమ్మ బావి వద్ద దాసు వారు మహానైవేద్యం శ్రీ అమ్మవారికి నివేదించి తదుపరి ఘటం గుడి వద్ద తోట వారు నైవేద్యములు సమర్పించి తదుపరి పుట్టింటి వారైన తోట వంశీయులు కృష్ణమ్మ బావి వద్ద పూజాది కార్యక్రమాలు, మంగళ హారతులు నిర్వహించిన తదుపరి శ్రీ అమ్మవారిని దేవాలయం నందు ప్రవేశపెట్టి ప్రతిష్టించి అమ్మవారికి ఈ 11 రోజులు జాతర ఉత్సవాలు జరుపుతారు. ఈ 11 రోజుల్లో 5,7,9,10,11 రోజులు అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైనవని, ఆ రోజుల్లోనే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కుబడులను తీర్చుకొనుట ఆనవాయితీగా వస్తుంది. శ్రీ అమ్మవారికి 10 రోజులు జాతర ఉత్సవాలు నిర్వహించి తదుపరి 11వ రోజున అత్తింటివారైన దాసు వారి ఇంటి వద్ద నుండి మహానైవేద్యంను మేళతాళాలతో విద్యుత్ దీపాలంకరణలతో, బాణాసంచాలతో ఆలయం నుండి తొలుత అత్తవారైన దాసు వారి ఇంటికి తీసుకొని వచ్చి వడి మాల కట్టించుకొని పూజాది కార్యక్రమాలు నిర్వహించి తదుపరి తమ్ముడైన శ్రీ పోతురాజు వారి ఆలయానికి వెళ్ళి పూజది హారతులు అందుకొని తదుపరి పూర్వాచారం ప్రకారం పుట్టింటి వారైన తోట వారి ఇంటికి వచ్చి వడిమాల కట్టించుకొని అతి వైభవంగా గ్రామోత్సవం జరుపుకొని ఘటం గుడి వద్దకు వెళ్ళి హారతులందుకొని ఆలయంలోకి అమ్మవారిని ప్రవేశపెడతారు. తదుపరి ఆలయం నందు శ్రీ అమ్మవారికి ఉయ్యాల సేవ అనంతరం మంగళహారతులతో ఉత్సవం పరిసమాప్తి అవుతుంది.

రెవెన్యూ సదస్సులో 13 అర్జీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: డిసెంబర్ 20: ఈ రోజు పమిడిముక్కల రెవిన్యూ సదస్సు లో సర్వేసెస్ కి సంబంధించిన పదమూడు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. గురువారం పమిడిముక్కల పంచాయతీ కార్యాలయం వద్ద పమిడిముక్కల, గుర్రాలంక గ్రామాల రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గతంలో జరిగిన భూ సమస్యలు ఏమున్నా ఈ సదస్సులో అర్జీలు ఇవ్వచ్చని తెలిపారు. సర్వేసెస్‌కు సంబంధించిన పదమూడు అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ యం.సునీత కృష్ణాపురం సాగు నీటి సంఘాల అధ్యక్షులు నాదేళ్ళ సుబ్రహ్మణ్యం డిటి ఏసుపాదం సర్వేయర్ విఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు : సొంగ రాజేష్

విశాలాంధ్ర - ఘంటసాల : నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని కారుణ్య మినిస్ట్రీస్ డైరెక్టర్ సొంగా రాజేష్ అన్నారు. ఘంటసాల గోటకం కమ్యూనిటీ హాలు నందు పాస్టర్ పి.షాలేమ్ రాజు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాస్టర్ రాజేష్ ప్రసంగిస్తూ మానవాళిని రక్షించడానికి ఏసుక్రీస్తు భూలోకంలో జన్మించారన్నారు. పరలోకం చేరుకోవడానికి ఏసు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. అనంతరం దైవజనులు క్యాండిల్ సర్వీస్ చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు తినిపించారు. ముందుగా విశ్వాసులు ఆలపించిన క్రిస్మస్, క్రైస్తవ అధ్యాత్మిక గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పాస్టర్లు ఎండివి ప్రసాద్, నిరీక్షణరావు, ఎల్జేఆర్ సొలొమోను, ఎలీషా, సువార్త గాయకులు డీఎన్.రాజు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, పలువురు పాస్టర్లు, ఘంటసాల పరిసర ప్రాంతాల చర్చిల నుంచి విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాగునీటి చెరువులో నీరు నింపండి

విశాలాంధ్ర - కృత్తివెన్ను : గ్రామ పంచాయతీలోని త్రాగునీటి చెరువులలో పూర్తిస్థాయిలో కాలువ నీరు నింపాలని ఎంపీపీ కోనసాని గరుడ ప్రసాద్ సర్పంచులు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖలకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో అధికారులు సమన్వయంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతంలో పేదలకు వైద్యం అధించడంలో వైద్యాధికారులు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, సర్పంచులు సుబ్రహ్మణ్యం, సునీల్, తిరుమాని రామతులసి, పి ఆర్ ఏ ఈ నగేష్ కుమార్, ఇరిగేషన్ ఎఇ రాజ్యలక్ష్మి, విద్యాశాఖ అధికారి ప్రసాద్, వైద్యాధికారులులతో పాటు తమ వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎస్‌పీఏలో యువ సంగం ప్రతినిధుల పర్యటన

విశాలాంధ్ర-విజయవాడ: స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్ పీఏ) విజయవాడలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమం ఆధ్వర్యంలో యువ సంగం ప్రతినిధుల సందర్శన ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయవాడలోని అకడమిక్ బ్లాక్‌లోని ఎగ్జిబిషన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీటీఈ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ ఖరత్, అతిధులుగా ఎస్పీఏ విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండ, యువసంఘం నోడల్ అధికారి డాక్టర్ జె.ఎం.భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యువత మార్పిడి కార్యక్రమం భారతదేశంలోని యువతలో భిన్నత్వం, సాంస్కృతిక మార్పిడి, అనుభవ పూర్వక అభ్యాసంలో ఏకత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఈవెంట్ యువ సంగం 5వ దశగా గుర్తించబడిందని, ఆంధ్రప్రదేశ్‌ను ఉత్తం ప్రదేశ్‌తో జత చేసిందన్నారు. ఎస్‌పీఏ విజయవాడ, ఐఐటీ అలహాబాద్‌లు నోడల్ ఇన్‌స్టిట్యూట్‌లుగా పనిచేస్తున్నాయన్నారు. 3,073 మంది దరఖాస్తుదారుల నుండి ఎంపిక చేయబడిన ఉత్తరప్రదేశ్ నుండి 44 మంది విద్యార్థులు, యువ నిపుణులతో కూడిన ప్రతినిధి బృందం, రాష్ట్రానికి చెందిన వారి సహచరులు ముందుగా ఉత్తరప్రదేశ్‌ను అన్వేషించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను సందర్శిస్తున్నారని చెప్పారు.

26న సీపీఐ శత
వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 26వ తేదిన నగరంలోని జరిగే సీపీఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మహిళా సమాఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్‌లో శుక్రవారం మహిళా సమాఖ్య 18వడివిజన్ శాఖ సర్వసభ్య సమావేశం డివిజన్ అధ్యక్షురాలు వేముల ఝాన్సీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ సీపీఐ 100వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం జయప్రదం చేయ టానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. మహిళల సమస్యల పై ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, సంగుల విజయకుమారి, 18వ డివిజన్ కార్యదర్శి గిడుకూరి ప్రభ డివిజన్ మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఏపీ ఎంఎస్ ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పేర్కొన్నారు. 'లఘు ఉద్యోగ భారతి' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి యోగీష్ చంద్ర అధ్యక్షతన శుక్రవారం 'ఎంఎ స్ఎంఈ సంగమం 2024' కార్యక్రమం గుంటూరులో జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన శివశంకర్ మాట్లాడుతూ నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంతో పాటు పారిశ్రామికవేత్తలకు ఆర్థిక భద్రత, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎంఎస్ఎంఈ ఉద్యమ్ పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ అందించే ప్రోత్సాహకాలకు అర్హత సాధించాలని సూచించారు. నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత అందిస్తుందన్నారు. ఒకప్పుడు ఉత్పత్తిదారుకు తన ఉత్పాదనలను ఎలా ఎగుమతి చేయాలో తెలియని పరిస్థితి అని కానీ ఇప్పుడు ఎంఎస్ఎంఈ నుంచి అన్ని రకాల సమాచారాన్ని, సహాయాన్ని ఉత్పత్తిదారు పొందవచ్చని వివరించారు. తొలుత చిన్న తరహా పరిశ్రమలు పారిశ్రామిక వాడల్లో ఏళ్ళ తరబడి ఎదుర్కొంటున్న సమస్యలను గురించి లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర అధ్యక్షులు మాదల వెంకటేశ్వరరావు వివరించారు. తులసీ గ్రూప్ అధినేత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఏపీఐఐసీ వారు ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడల్లో ప్లాట్స్ చాలా వరకు నిరుపయోగంగా పడివున్నాయని కొంతమంది లబ్ధిదారులు వారికి కేటాయించిన ప్లాట్లలో పారిశ్రామికేతర కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని తద్వారా పొరుగున ఉన్న పరిశ్రమలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షించి కేటాయించిన ప్లాట్లను సద్వినియోగపరచేలా చూడాలని కోరారు. పాపులర్ షూ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి అరుణ్ కుమార్, లఘు ఉద్యోగ భారతి జాతీయ అధ్యక్షులు ఘనశ్యాం ఓఝా, జాతీయ కార్యదర్శి ఓం ప్రకాష్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రకాష్ చంద్ర, సంయుక్త కార్యదర్శి ఎం.మోహనసుందరం, వర్కింగ్ కమిటీ సభ్యులు అన్నే కృష్ణ బాలాజీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకట్రావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పి. భాస్కరరావు, ఇంపెక్ సాఫ్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తులసి కృష్ణ చైతన్య, ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగపూడి సాంబశివరావు, బీజేపీ ఏపీ అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రి ఆయిల్స్ రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సీఎం పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా పెనమలూరు మండలం గంగూరులోని వెంకటాద్రి ఆయిల్స్ రైస్ మిల్లును శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతుల ధాన్యం కల్లం దగ్గర నుంచి మిల్లుకు చేరే విధానాన్ని, మిల్లులో ధాన్యంలోని తేమ శాతం లెక్కింపు పరికరాన్ని స్వయంగా పరిశీలించారు. రైతు సేవా కేంద్రం నుంచి మిల్లుకు చేరిన ధాన్యంలో తేమశాతం లెక్కించడంలో వ్యత్యాసాలు వస్తున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని లెక్కించడంలో ఖచితత్వం ఉండాలని సూచించారు. మిల్లుకు చేరిన వాహనాలలోని ధాన్యాన్ని కాటా వేసే విధానం, ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ జనరేషన్, మిల్లుకు ఎంత ధాన్యం వచ్చింది, నగదు చెల్లింపు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ముఖ్యమంత్రి తిరిగి ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్యాకింగ్ చేసి వాహనాలకు లోడింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పెనమలూరు, పామర్రు, గుడివాడ, పెడన నియోజక వర్గాల శాసన సభ్యులు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్, కమిషనర్ జిలాని, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీ రావు, ముఖ్య మంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారిణి పార్వతి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ షర్మిల, జిల్లా మేనేజర్ పద్మ దేవి, తదితర శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిన్నమనేని వీరయ్య, రైస్‌మిల్ యజమాని వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈడ్పుగల్లు రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రజల ఆశల్ని నెరవేర్చేందుకు ఆరు నెలలుగా కష్టపడుతున్నామని, గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మన భూమికి దిక్కులేకుండా చేసే పరిస్థితిని తీసుకొచ్చారని, రెవెన్యూ సదస్సుల ద్వారా 95,263 పిటిషన్లు వచ్చాయన్నారు. రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం భూకబ్జాలు, మోసాలు బెదిరింపులకు పాల్పడిన వారికి జైలే దిక్కు అని, భూ సమస్యల పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని, రీ సర్వేలోని తప్పులు సరిచేస్తామన్నారు. సెంటు భూమి కబ్జా చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. దాదాపు 3 లక్షల మంది సదస్సులకు హాజరయ్యారని, పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్, జియో ట్యాగింగ్‌తో రికార్డులను పరిశీలించుకునే అవకాశం కల్పిస్తామని ఈడ్పుగల్లు రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల నుండి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన పిటిషన్లు స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. 57 శాతం ఓట్లతో గొప్ప మెజారిటీతో గెలిపించి ప్రభుత్వంపై మీరు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేం దుకు ఎల్లప్పుడు మీకు అండగా ఉంటామని తెలిపారు. భూమి భవిష్యత్తుకు సంబంధించిన అంశమని, సెంటయినా, ఎకరా అయినా ప్రాణంతో సమాన మని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గత ప్రభుత్వం మీ భూములపై పెత్తనం చేశారని కష్టపడి భూమిని కొనుక్కుంటే వాటిపైన ఆయన బొమ్మ వేసుకున్నారని, రాజముద్ర ఉండా ల్సిన చోట ఆయన సొంత బొమ్మ వేసుకు న్నార న్నారు. మన వద్ద బ్రిటీష్ కాలం నుంచి చాలా పటిష్టంగా రికార్డులు ఉన్నాయన్నారు. రాళ్లపై ఉన్న పోటోలు తొలగించడానికి 12 కోట్లరూపాయలు అయిందన్నారు. అత్యంత పారదర్శకంగా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

రైతు ఆదాయం పెంచడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగూరు రైతు సేవా కేంద్రం సందర్శించారు. హెలిపాడ్ వద్ద విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాది 12.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే 21.42 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 3.20 లక్షల మంది రైతులను భాగస్వామ్యం చేశామని తెలిపారు. గతంలో ధాన్యం అమ్మిన రైతులకు బకాయిలు పెట్టి ఐదారు నెలలు గడిచినా డబ్బులు ఇచ్చేవారు కాదని, తమ ప్రభుత్వం ధాన్యం విక్రయించిన రైతుకు 48 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ. 4733కోట్లు 3,13,670 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు, 93 శాతం మందికి 24 గంటల్లోనే రైతు ఖాతాకు జమ చేసినట్లు తెలిపారు. ధాన్యం తేమ శాతం టెస్టింగ్‌లో రైతు సేవ కేంద్రంలో, మిల్లుల్లో తేడాలు వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, శుక్రవారం గంగూరులో రైతు సేవా కేంద్రంలో రైతు సాంబశివరావు ధాన్యం తేమ శాతం స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. రైతు సేవ కేంద్రంలోనూ, రైస్ మిల్లులోను తేడాలు రాకుండా స్థిరీకరణ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతేడాది 3.83 కోట్ల సంచులు వినియోగించగా, గోనె సంచులు సమస్య ఏర్పడ కుండా ఈ ఏడాది 5 కోట్ల గోనెసంచులు సరఫరా చేస్తున్నామ న్నారు. డ్రైయర్ల సమస్య పరిష్కరించేందుకు మొబైల్ డ్రయర్స్ వినియోగించడ ం లేదా హార్వెస్టర్ లోనే డ్రై చేసే ఏర్పాటు ఉంటే రైతులకు సులువుగా ఉంటుందని అన్నారు. ధాన్యాన్ని రైతు వద్దనే స్టోరేజ్ పెట్టుకుంటే ఆ ధాన్యానికి డిమాండ్ ఉంటుందని, మంచి ధర వస్తుందని అన్నారు. రైతు సాగుఖర్చు తగ్గాలని, రైతుల యొక్క అప్పు తగ్గాలని, టెక్నాలజీ వినియోగం ద్వారానే సాధ్యమౌతుందన్నారు. ఫేషియల్ అగ్రికల్చర్ అమలులో మొబైల్ యాప్ ద్వారా రైతు తన పొలంలో తెగుళ్ళను గుర్తించి, డ్రోన్ వినియోగించి తెగులు ఉన్న చోటే పంటపై తెగులు నివారణ మందులు పిచికారి చేసే విధానం అమలులోకి తేవాలని, తద్వారా పంటల దిగుబడి పెరిగి, రైతుకు ఆదాయం పెరుగుతుం దని, ఇలాంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులు తేవడానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

తప్పిపోయిన చిన్నారుల జాడను పసిగట్టే యాప్

కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణ లంక) : ఉత్సవాలు, తిరునాళ్లలో అప్పటి వరకూ తనతో ఉండి క్షణాల్లో తప్పిపోయిన చిన్నారుల జాడను పసిగట్టే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు నగరంలో భవానీ దీక్షా విరమ ణలు జరుగుతున్న నేపథ్యంలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నగరానికి వచ్చే యాత్రికులు సుమారు 6లక్షల వరకు ఉంటారని ఈ సమయంలో తప్పిపోయిన చిన్నారుల సమాచారాన్ని వారి తల్లితండ్రులకు సత్వరం తెలియజేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా యాప్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి తప్పి పోయిన చిన్నారులను తిరిగి వారి తల్లితండ్రుల వద్దకు చేర్చనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు ద్వారా చిన్నారుల వివరాలను నమోదుచేసి చేతికి క్యూఆర్ బ్యాండ్ వేస్తారని, పిల్లలు తప్పిపోయిన సందర్భంలో భద్రత, ఉత్సవాల సిబ్బంది, ఎవరైనా సరే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేస్తే ఆ పిల్లల సమాచారం తెలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో దుర్గగుడి ఈవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాడివేడిగా కౌన్సిల్ సమావేశం

- అధికారుల తీరుపై కార్పొరేటర్ల ఆగ్రహం



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన శుక్ర వారం జరిగిన కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. సమావేశం ప్రారంభం లోనే పలు వురు కార్పొరేటర్లు మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు సక్రమంగా లేదని ఆరోపించారు. కనీసం 40 రోజులకు ఒకసారి కౌన్సిల్ నిర్వహించాల్సి ఉండగా అలా ఎందుకు చేయడం లేదని అధికారు లను ప్రశ్నించారు. గత కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. కార్పొరేటర్ల ప్రతిపాదనలకు విలువ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, ప్రజా సమస్యలపై చర్చించారు. చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య కొద్ది సేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడా సౌకర్యాలు

- ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం
- విశాఖలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహించాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన క్రీడాసౌకర్యాలను ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సెంట్రల్ మినిస్టర్ మన్సుఖ్ మాండవ్య ని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అమలాపురం ఎంపీ, ఏపీ స్పోర్ట్స్ పార్లమెంటరీ ఇన్‌ఛార్జ్ జీఎమ్ హరీష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి కేంద్ర క్రీడాశాఖమంత్రి మాండవ్యను శుక్రవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని క్రీడారంగానికి మంజూరు చేయాల్సిన ప్రాజెక్టులపై రవినాయుడు చర్చించారు. రూ.237 కోట్లతో మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన 24 స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను ఖేలో ఇండియా ద్వారా మంజూరు చేయాలని రవినాయుడు విన్నవించారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు గతంలో ప్రతిపాదించిన రెండు నేషనల్ ఎక్సలెన్సీ సెంటర్లను కాకినాడ, గుంటూరు పట్టణాలకు మంజూరు చేయాలని కోరారు. కాకినాడలో హాకీ, షూటింగ్, గుంటూరు ఏఎన్‌యూలో అథ్లెటిక్స్ ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి మంజూరు చేసిన 26 డిస్ట్రిక్ట్ లెవల్ ఖేలో ఇండియా సెంటర్లతోపాటు అదనంగా మరో 26 ఖేలో ఇండియా డిస్ట్రిక్ట్ లెవల్ సెంటర్లను మంజూరు చేయాలని ఆకాంక్షించారు. అలాగే తిరుపతిలోని ఖేలో ఇండియా రెసిడెన్సియల్ సెంటర్‌లో అథ్లెటిక్స్, రెజ్లింగ్ విభాగాలకు సంబంధించిన సెంటర్లను ఏర్పాటు చేయాలని, కోవిడ్‌కు ముందు నిలిపివేసిన క్రీడాకారుల రైల్వే రాయితీలను పునఃప్రారంభించాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మాండవ్యను శాప్ ఛైర్మన్ కోరారు. నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈసారి ఆ గేమ్స్‌ను ఏపీకి కేటాయించాల్సిందిగా ఆశించారు. దీనిపై కేంద్రమంత్రి మాండవ్య కూడా సానుకూలంగా స్పందించారని శాప్ ఛైర్మన్ వెల్లడించారు.

ఏపీలో లైఫ్ సేవింగ్ కోర్సు ఏర్పాటు చేయాలి

ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కలిశారు. అమలాపురం ఎంపీ జీఎమ్ హరీష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ ఛైర్మన్ ప్రదీప్ నాయుడు లతో కలిసి క్రీడారంగ అంశాలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో ఆయన భేటీ అయ్యారు. ఏపీ నూతన స్పోర్ట్స్ పాలసీలో భాగంగా రాష్ట్రంలో క్రీడావసతుల ఏర్పాటుకు 10శాతం సీఎస్ఆర్ నిధులను సమకూర్చే ందుకు సహకరించాలని మంత్రి రామ్మోహన్ నాయుడుని శాప్ ఛైర్మన్ కోరారు. క్రీడా వసతులు, సదుపాయాలు, స్పోర్ట్స్ అకాడమీల ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులు ఉపయోగపడతాయన్నారు. ఎయిర్‌లైన్ ఆపరేటింగ్ కంపెనీల నుంచి స్పోర్ట్స్ పాలసీకి సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని విన్నవించారు. ఎయిర్ హోస్టెస్, ఎయిర్ గ్రౌండ్ స్టాఫ్‌కు లైఫ్ సేవింగ్‌పై రాష్ట్రీయ లైఫ్ సేవింగ్ సొసైటీ(ఇండియా) ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో లైఫ్ సేవింగ్ కోర్సు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై రామ్మోహన్ నాయుడు కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అమలు చేద్దామని హామీ ఇవ్వడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన శాప్ ఛైర్మన్..

ఢిల్లీ పర్యటన సందర్భంగా పార్లమెంట్‌లోని స్పీకర్ కార్యాలయంలో లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాని విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఏపీలో అమలు చేస్తున్న క్రీడాపాలసీ గురించి వివరించడం జరిగింది.

ఏపీలో వాటర్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలి

ఆంధ్రప్రదేశ్‌లో వాటర్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలని, వాటర్ గేమ్స్ నిర్వహణకు విశాఖపట్టణం అనుకూలంగా ఉంటుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా స్పోర్ట్స్ సర్వీసెస్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ టు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ శ్రీ కమోడర్ వరుణ్ సింగ్ గారిని శాప్ ఛైర్మన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీలో కెనాయింగ్ అండ్ కాయాకింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, దానికి కావాల్సిన నీటి వనరులను గుర్తించామని రవినాయుడు వివరించారు. త్వరలోనే దీనిపై చర్చిద్దామని, అలాగే ఎన్‌సీసీ నుంచి పూర్తి సహకారం అందిస్తామని వరుణ్ సింగ్ బదులిచ్చారు. ఈఈపీసీ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ దీపక్ ఠాకూర్ ని శాప్ ఛైర్మన్ కలిసి ఆంధ్రప్రదేశ్‌కు సీఎస్ఆర్ ఫండ్స్‌ను కేటాయించాలని కోరగా ఆయన కూడా సానుకూలంగా స్పందించారు.

ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో రోగులకు వైద్య చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : డాక్టర్. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం ద్వారా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నడపబడుతున్న ఇండో బ్రిటిష్ హాస్పిటల్స్ నందు రోగులకు సీనియర్ వైద్యనిపుణులచే అత్యాధునిక వైద్య సేవలందిస్తున్నామని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. పోతినేని రమేష్ బాబు తెలియచేసారు. ప్రతి రోగిని 24 గంటలూ నిరంతరం వారి యొక్క ఆరోగ్య స్థితి గతులను పరిశీలించడానికి "క్లౌడ్ డాక్స్ రమేష్" టెలి ఐ.సి.యూ వ్యవస్థ ద్వారా సెంట్రల్ కమాండ్ సెంటర్ నుంచి రోగిని ప్రతి క్షణం పర్యవేక్షించే వినూత్న వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా హాస్పటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008 నుంచి 2020 మధ్య ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 20 వేల గుండె చికిత్సలు నిర్వహించామన్నారు. గత 2 సంవత్సరాల కాలంలో ఇండో బ్రిటిష్ బ్రాంచ్ నందు 1000 గుండె చికిత్సలు 99 శాతం సక్సెస్ రేట్తో రాయలసీమ, కోస్తా జిల్లాలు, ఉత్తరాంధ్ర సరిహద్దు తెలంగాణ జిల్లాల రోగులకు విజయవంతంగా నిర్వహించామని తెలియచేశారు. యాంజియోప్లాస్టీ చికిత్సల్లో మెడికేటెడ్ స్టెంట్లు, కార్డియో ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ ఆధ్వర్యంలో రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, పేస్ మేకర్ వంటి చికిత్సలే కాకుండా చిన్న పిల్లల గుండె రంధ్రాల వ్యాధులకు డివైజ్ చికిత్సలు, చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్సా వైద్య నైపుణులచే టెట్రాలజీ ఆఫ్ ఫాలట్, సెప్టల్ డిఫెక్ట్ కు శస్త్ర చికిత్సలు, బైపాస్, వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్. ఎన్.టి.ఆర్ వైద్య సేవ పథకం ద్వారా రోగులకు టెలి. ఐసియూ, బైపాస్, వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సలు, మిక్స్, చిన్నపిల్లల గుండె చికిత్సలు కార్డియో ఎలక్ట్రో ఫిజియాలజీ సర్వీసులు అందిస్తూ పూర్తిస్థాయి గుండె వైద్యానికి చిరునామాగా మారిందని తెలియచేసారు. ఇదే క్రమంలో ఒడిషా రాష్ట్ర ఆరోగ్య పథకం అయిన "బిజూ స్వాస్థ్య కళ్యాణ యోజన" స్కీమ్ ద్వారా 40 మందికి చిన్నపిల్లలకు కూడా విజయవంతంగా వైద్య సేవలందించామనితెలియ చేసారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్. రాజా రమేష్, డాక్టర్. అనూప్, డాక్టర్. షహనాజ్, చిన్న పిల్లల గుండె వైద్యనిపుణులు డాక్టర్. జ్యోతి ప్రకాష్, డాక్టర్. వాసుదేవ్, డాక్టర్. కత్తుల అనూష, కార్డియాక్ సర్జన్లు డాక్టర్. శివ ప్రసాద్, డాక్టర్. భరత్ సిద్ధార్థ్, డాక్టర్. శ్రీకాంత్ మహాపాత్ర, మత్తు వైద్య నిపుణులు డాక్టర్. ఛాయ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్. ధరణీంద్ర, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. మమత రాయపాటి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ యూనిట్ హెడ్ డాక్టర్. సుమ పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు స్కూల్ గేమ్స్ అండర్ 19 ఏపీ జట్లు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ఈనెల 22 నుంచి 26 వరకు తెలంగాణ రాష్ట్రం నారాయణపేటలో నిర్వహించనున్న 68వ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఏపీ బాల బాలికల జట్లు పోటీలకు బయలుదేరినట్లు ఏపీ స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు తెలిపారు. ఎంపికైన జట్టుకు కోచ్ గా ఈ రవీందర్(జిల్లా పరిషత్ హై స్కూల్ బుర్రిపాలెం), మేనేజర్ గా ఎస్ రత్నం(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపల్లి) వ్యవహరిస్తారన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్ 19 ఇయర్స్ కార్యదర్శి వి రవికాంత క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయస్థాయి పోటీలలో ఉన్నతంగా ఆడి మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

1న దాశరథి మణి గీత మాలిక

విశాలాంధ్ర-విజయవాడ : శ్రీ దాశరథి కృష్ణమాచారి శతజయంతి ఉత్సవముల జనవరి 1వ తేదీ సాయంత్రం పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో దాశరథి మణిగీత మాలిక కార్యక్రమం జరుగుతుందని జిఆర్‌కె పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు తెలిపారు. శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాదవినోద (యుఎస్ఏ) సమర్పణలో గంగాధర్ ఫైన్ ఆర్ట్స్ సౌజన్యంతో జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, సుమధుర కళానికేతన్ నిర్వహణ సారథ్యంలో జరుగుతుందన్నారు. గాయకులు కార్యక్రమ నిర్వాహకులు గోడపత్రిక విడుదల చేశారు.

27 నుంచి ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

- పోస్టర్ ఆవిష్కరించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ అమేచర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ 35వ సౌత్‌జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా అమేచర్ ఆక్వాటిక్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు చేతుల మీదుగా ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయవాడ గాంధీనగర్‌లోనున్న మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్ వేదికగా పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు శాప్ ఛైర్మన్ ని ఆహ్వానించినట్లు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డిస్ట్రిక్ట్ అమేచర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఛైర్మన్ యలమంచిలి వెంకట సురేష్, ప్రెసిడెంట్ భాస్కర్, సెక్రటరీ వినోద్, ట్రెజరర్ బాలమురళీకృష్ణ, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ అమేచర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుల్‌రెడ్డి, సెక్రటరీ రమేష్, కొడాలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే ప్లేయర్‌ను అభినందించిన శాప్ ఛైర్మన్ వినుకొండకు చెందిన కరాటే ప్లేయర్ రామినేని రోహిత్ శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు ని గురువారం కలిశారు. దక్షిణ ఆఫ్రికాలో గత నెల 28వ తేదీన నిర్వహించిన 11వ కామన్ వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున ప్రాతినిధ్యం వహించి మెడల్ సాధించినట్లు ఛైర్మన్ కి వివరించారు. ఈ సందర్భంగా రోహిత్‌ని అభినందిస్తూ శాప్ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రవినాయుడు హామీ ఇచ్చారు.

కోటక్ బిజ్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర - గుంటూరు : కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు సాధికారత కల్పించే లక్ష్యంతో తన సీఎస్ఆర్ ప్రయత్నాల క్రింద ఓ నూతన కార్యక్రమం అయిన కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. స్టార్టప్‌లు వృద్ధి సవాళ్లను అధిగమించడానికి, వాటి వ్యాపారాలను సమర్థవంతంగా పెంచుకోవడంలో సహాయపడటానికి ఈ ప్రోగ్రామ్ రూపొందించబడిందన్నారు. ఐఐఎం వెంచర్స్,టి-హబ్ టాప్ ఇంక్యుబేటర్‌ల సహకారంతో, మెంటర్ షిప్, మార్కెట్ యాక్సెస్, అడ్వైజరీ సపోర్ట్‌తో సహా తగిన యాక్సిలరేషన్ కార్యక్రమాలను కోటక్ బిజ్ ల్యాబ్స్ అందిస్తుందన్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సీఎస్ఆర్, ఈఎస్ జి హెడ్ - హిమాన్షు నివ్‌సర్కర్ మాట్లాడుతూ, "ప్రారంభ దశ స్టార్టప్ నుండి అభివృద్ధి చెందుతున్న వ్యాపారం వరకు ప్రయాణం సవాళ్లతో కూడుకున్నదన్నారు. కోటక్ బిజ్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ భారతదేశంలో స్వయం ఉపాధి సెగ్మెంట్ స్ఫూర్తిని పెంపొందించడంలో కోటక్ మహీంద్రా బ్యాంక్‌నిబద్ధతకు నిదర్శనమన్నారు.

భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యూవెలరీ ఫెస్టివల్లో ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 9వ తేదీ నుంచి జనవరి 5వ తేదీ వరకు భీమ జ్యూవెలర్స్ నిర్వహిస్తున్న బ్రిలియన్స్ డైమండ్ జ్యూవెలరీ ఫెస్టివల్లో ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతి క్యారెట్ డైమండ్ ఆభరణాలపై రూ. 7000 తగ్గింపు లభిస్తుంది. దీంతో పాటు ప్రతి క్యారెట్ పై ఒక గ్రాము బంగారు బంగారు నాణెం ఉచితంగా అందజేస్తారు. పాత వజ్రాలు, బంగారు ఆభరణాలతో చేసే కొనుగోళ్లపై ఛార్జీల్లో 10 శాతం రాయితీ లభిస్తుంది. భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యూవెలరీ ఫెస్టివల్ అనేక అద్భుతమైన ఆభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉంది.

చిరుధాన్యాలతో పోషక విలువలు

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంట శాల వారు తాడేపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్ లో మహిళలు కిషోర బాలికలకు రక్తహీనతను గూర్చి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కృష్ణవేణి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ చిరుధాన్యాల ఆధారిత న్యూట్రిబార్ లను గురించి వాటిలో లభించే పోషక విలువల గురించి తయారీ విధానాన్ని గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి వివరించారు. వివిధ రకాల చిరుధాన్యాల ఆధారిత న్యూట్రిబార్ లను వారి చేత టేస్ట్ చేయించి వాటి ఆమోద యోగ్యతా ను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కె.వి.కె శాస్త్రవేత్త డా. వి. మంజువాణి, తాడేపల్లి గ్రామ మహిళలు వ్యవసాయ విద్యార్థినులు పాల్గొన్నారు.